REGD No. NRL 18 ESTD: 1930 30-11-1990 శుక్రవారం రు. 1.50 లు

జమీన్ రైతు

సంపుటి: 61 సంచిక 48 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

స్వచ్ఛందంగా నిష్క్రమింపజేస్తారా?

అధిష్ఠానవర్గం చెన్నారెడ్డిని వ్యతిరేకం చేసుకోదు-కొనసాగించదు

(ఢిల్లీ కథనం)

చెన్నారెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లిపోయినట్లేనని ఢిల్లీ నుంచి వస్తున్న వార్తలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో పెరిగిపోయిన అసమ్మతివాద కార్యకలాపాల తీవ్రతను గమనించిన మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఇక ఏమాత్రం చెన్నారెడ్డిని కొనసాగించినా పార్టీకి ప్రమాదమే నన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఈరోజు (30 తేది) జరగనున్న సమావేశంలో చెన్నారెడ్డి వాదం విన్న తర్వాత, నాయకత్వ మార్పుపై ఒక నిర్ణయం తీసుకొనే అవకాశమున్నదని చెపుతున్నారు.

ఇటీవలం రాజీవ్‌గాంధీని, ఇతర కేంద్ర నాయకులను కలిసిన కె.శంకర్, వెంగళరావు, రాజశేఖర్‌రెడ్డి వంటి నాయకులు చెన్నారెడ్డిని కొనసాగిస్తే మధ్యంతర ఎన్నికలలో పార్టీ పతనం కావడంతోపాటు ఎదుమంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తారని బెదిరించారట. చెన్నారెడ్డి తన వ్యక్తిగత రక్షణకిస్తున్న ఉద్దేశంతో, ప్రతిష్ఠ పెంచుకొనే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకొంటున్నారని, ఎన్నికలలో సాధ్యమైనన్ని సీట్లు కాంగ్రెస్ కోల్పోయేవిధంగాచేసి రాజీవ్‌గాంధీ ప్రధానికాకుండా చూడడానికి కుట్రపన్నుతున్నారని వీరు ఢిల్లీలో చెప్పారట. ఉత్తరాదిలో బిజెపికి పెరుగుతున్న ఆదరణదృష్ట్యా, దక్షిణ భారతదేశంలో ప్రతి పార్లమెంట్ స్థానమూ విలువైనదిగా భావించే పరిస్థితులలో, ఢిల్లీ

—కొరవ 6వ పేజీలో

శీనయ్య ఉద్వాసనకు పట్టుదల

(హైదరాబాదు వృత్తాంతం)

రాష్ట్ర మంత్రిమండలిలో సభ్యుడిగా వుంటూ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసినందుకు పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రేపో మాపో పదవీగండం నుంచి తప్పించుకోవటం కష్టంగానే కనిపిస్తోంది. మూత్రపిండాల మార్పిడికోసం చెన్నారెడ్డి అమెరికాకు వెళ్ళినపుడుకూడా శ్రీనివాసులురెడ్డి ఆయనపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అయితే చెన్నారెడ్డి అప్పట్లో శీనయ్య ఆరోపణలను ఖాతరు చేయలేదు. ఇటీవలం పనిగట్టుకొని తనపై 21 ఆరోపణలతో అధిష్ఠాన వర్గానికి సమర్పించిన నోట్‌ను "తెలివిగా" పత్రికలకు విడుదల చేయటంతో, చెన్నారెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. వెనువెంటనే శీనయ్య మరో అడుగు ముందుకేసి చెన్నారెడ్డి, ఆయన రెండవ కుమారుడు మర్రి శశిధర్ రెడ్డి (చినబాబు) కుట్రపన్ని తనను హత్య చేయాలని ప్రయత్నిస్తున్నట్లు బహిరంగంగా ఆరోపించడంతో ఇక తాడో పేడో తేల్చుకోవాలని చెన్నారెడ్డి నిర్ణయించుకున్నారు. శీనయ్య క్రమశిక్షణ రాహిత్యాన్ని అధిష్ఠానవర్గం పెద్దలకు, పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకవెళ్లారు. చెన్నారెడ్డి స్వయంగా రెండుసార్లు ఫోనులో రాజీవ్‌తో మాట్లాడారు. 'శీనయ్యను భరించడం ఇక నావల్ల కాదని, మంత్రి మండలిలో ఇద్దరు ఇమడటం కష్టమని" ఆయన రాజీవ్‌కు తెగేసి చెప్పారట. రాజీవ్‌కూడా ఈ విష

—కొరవ 6వ పేజీలో

"ప్రసన్న బాబు" మాటేమిటి?"

(హైదరాబాదు వృత్తాంతం)

మర్రి చెన్నారెడ్డి చిన్న కుమారుడు మర్రి శశిధర్ రెడ్డి రాష్ట్రంలో రాజ్యాంగేతర శక్తిగా పెత్తనం చెలాయిస్తున్నారని, తండ్రిని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని శీనయ్య చేసిన ఆరోపణలకు జవాబుగా శ్రీనివాసులురెడ్డి పెద్ద కుమారుడు ప్రసన్నకుమార్ రెడ్డి (ప్రసన్న బాబు) అవినీతిని ఎండగట్టేందుకు చెన్నా వర్గీయులు సమాయత్తమవుతున్నారు. గత 13 నెలల కాలంలో తండ్రి పదవిని అడ్డం

—కొరవ 6వ పేజీలో

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఒక 'బొమ్మ'ను పెట్టబోకండి!

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు 4 తేది సాయంత్రం జిల్లాలో పర్యటించబోతున్నారు. ఆ తేది కాంగ్రెస్ పార్టీ సమావేశంలోకూడ పాల్గొంటున్నారు. ఏమి ఏర్పాట్లు జరుగుతున్నాయో ఏమీ తెలియదుగాని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడి పర్యటనకోసం ప్రత్యేకంగా ఒక పరిశీలన సంఘంకూడా ఏర్పాటయింది. హనుమంతరావుగారి రాకలోని విశేషమేమిటోగాని స్వాగత సత్కారాల సంరంభం మాత్రం పోటాపోటీగానే జరుగుతున్నది. 4 తేది సాయంత్రం ఆయనకు పెన్నవంతెన వద్దనే ఘనంగా స్వాగతమిచ్చి ఊరేగించి తీసుకురావాలని ఆ స్వాగతంలో జిల్లా కాంగ్రెస్‌లోని మూడు నాలుగు వర్గాలు పోటీపడవచ్చు. అందే పుష్పవిలాపం. ప్రజలకు వినోదం నేత్రపర్వంగానే వుండబోతున్నదన్నమాట.

హనుమంతరావుగారు తన రాష్ట్ర పర్యటనలో చివరి మజిలీగా నెల్లూరును ఎన్నుకున్నట్లున్నారు. ఆయన తన పర్యటనకు జనచైతన్యయాత్ర అని నామకరణం చేసుకోవడం ఎంత సముచితమో చెప్పలేము కాని అధ్యక్షుడైన తర్వాత ప్రతి జిల్లా పర్యటించి కాంగ్రెస్ వాదులతో ప్రత్యక్షసంబంధాలు పెట్టుకోవడంమాత్రం అభినందనీయం. హనుమంతరావుగారు సభలు సమావేశాల్లో పాల్గొనడమేకాకుండా పనిగట్టుకొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నియామకాన్ని గూర్చి సమాలోచనలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చి హైదరాబాదుకు పోయిన తర్వాత పేరు ప్రకటించవచ్చు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు హనుమంతరావుగారి దృష్టిలో ఎవరున్నారు అనేది ఊహించేముందు అసలు ఆయన రాష్ట్ర రాజకీయాలలో ఏ వర్గీయుడు అనే అవగాహన కూడా అవసరం. హనుమంతరావుగారిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమించిన రాజీవ్‌గాంధీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సూచన; సలహా, సమ్మతి హనుమంతరావుగారి నియామకంలో ఏమాత్రం వున్నట్లులేదు. అందువల్ల ఆయన చెన్నారెడ్డిగారి అభ్యర్థికాదు; పత్రికలలో ప్రతిబింబిస్తున్న హనుమంతరావుగారి వైఖరినిబట్టి ఆయన చెన్నారెడ్డిగారికి వ్యతిరేకం అనుకోవడం పొరపాటు కాదని పిస్తుంది. ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎవరిని నియమించబోతారు అనేది ఈ కోణం నుండి వూహించవలసివుంది.

జిల్లాకాంగ్రెస్‌లో మూడు నాలుగు వర్గాలున్నాయి. జనార్ధనరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి వర్గాలు కాక

మా రాజకీయ పరిశీలకుడు

స్వతంత్రంగా మరొకవర్గంకూడా వుండవచ్చు. ప్రస్తుత అధ్యక్షుడు కె. వి. సుబ్బారెడ్డికి ఆ పదవిమీద ఆసక్తి వున్నట్లు లేదు. ఆయనమోజు ఏదైనా కార్పొరేషన్ మీద వున్నట్లుంది. అసలు సుబ్బారెడ్డిగారు ఏనాడైతే శాసనసభ ఎన్నికలలో టిక్కెట్ కూడా కోల్పోయి పరాజితుడైనాడో, ఆ క్షణంలో ఒక్క నమస్కారం పెట్టి ఆపదవినుండి తప్పుకొనివుంటే ఎంతో గౌరవప్రదంగా వుండేది. కాని ఆయన పదవుప్రతిష్ఠంకంటే పదవికే విలువ ఇచ్చినందువల్ల ఇంతకాలం కొనసాగగల్గారు. ఇప్పుడైనా తప్పుకుంటానని తనకై తాను చెప్పడం ప్రశంసనీయమే. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా నియమింపబడేవ్యక్తికి కొన్ని అర్హతలువుండవలసివుంది. అవ్యక్తి టౌన్‌లో వుండగల్గినవాడైతే ఆ పదవికి బలము ప్రయోజనమూనూ. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్యకలాపాలు చురుగ్గావుంటే, అక్కడ కాంగ్రెస్ బలంగావుంటే దాని ప్రభావం జిల్లా అంతటిమీదా పడుతుంది. జి. కాం. అధ్యక్షుడు టౌన్‌వాడైతే జిల్లాలోని అన్ని ప్రాంతాలతో సంబంధించిన కాంగ్రెస్‌వాదులను సమీకరించడానికి కార్యకలాపాలను పర్యవేక్షించడానికి సంతులిత పర్చడానికి అవకాశముంటుంది; మూడు మూలవాడైతే ఆ వీలుండదు. జి. కాం. అధ్యక్షుడుగా నియమింపబడేవ్యక్తి జిల్లా వ్యాప్తంగా వుత్సాహంగా చురుగ్గా తిరగగలిగివుండాలి. అన్ని మండలాల కాంగ్రెస్

—తరువ 8వ పేజీలో

పినాకిని తీరం

ప్రథమ వార్షికోత్సవం

జిల్లాలో శాసనసభ్యులు ఎన్నికై సంవత్సరమైంది. సాంప్రదాయకంగా ప్రథమ వార్షికోత్సవం అనాలి; కాని వుత్సవాలు చేసుకోవాల్సిందేమీ లేకపోవచ్చు. ఈ సంవత్సరంలో మనం ఏమి చేశాము, ఏమి చేయగలిగాము అని ప్రతి శాసనసభ్యుడు ప్రశాంతంగా ఆత్మ పరిశీలన చేసుకోవడం వుచితంగావుంటుంది.

1989 ఎన్నికలకు మన జిల్లాకు సంబంధించి ఒక ప్రత్యేకత వుంది. స్వాతంత్ర్యానికి ముందుఅంటే వయోజన ఓటింగు పద్ధతి ప్రవేశపెట్టకముందు 1937, 1946 లలో జరిగిన ఎన్నికలలో తప్ప; 1952 నుండి ఈనాటి వరకు జిల్లాలోని అన్ని నియోజక వర్గాలు కాంగ్రెస్‌కు హస్తగతమైన సాక్ష్యం లేదు. ఇందిరాగాంధీ మాతృత్వం ప్రబలంగా వీచిన 1978లో కూడా కాంగ్రెస్‌కు వచ్చింది పది సీట్లే; పదకొండవ సీటు బి జె పి కి పోయింది. ఈసారి పదే గదా అంటారా: జిల్లాలో పదేళ్ళపాటు కాంగ్రెస్‌ను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువులనీళ్ళు త్రాగించిన శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ వాది అయినప్పుడు, పదిహా సమయంలో పదకొండుగా కాంగ్రెస్‌కు అండగా నిలిచిన నెల్లూరు శాసనసభ్యుడు జె కె రెడ్డి కాంగ్రెస్‌వాది కాక మరెవరవుతారు? ప్రజాదృష్టిలో ఆయనా కాంగ్రెస్ శాసనసభ్యుడే!

ఇదివరకటికి ఇప్పటికి శాసనసభ్యుల స్వరూప స్వభావాల్లోనే తల్లక్రిందులు మార్పువచ్చింది. 1978కి ముందు ఎన్నికైన శాసనసభ్యుడు మళ్ళీ ఎన్నికవస్తే తప్ప కనపడడనే అపప్రథ వుండేది. ఒకవేళ ఎప్పుడైనా దుర్భిక్షపరిస్థితి గ్రామాలకువచ్చినా ఏ భూస్వాములనో ధనవంతులనో పరామర్శించి వచ్చేవాడు. సామాన్యప్రజలకు శాసనసభ్యులకుమధ్య అగాధం విస్తృతంగావుండేది. 1978 తర్వాత శాసనసభ్యత్వాలనేవి మనజిల్లాకు సంబంధించినంతవరకు మధ్యతరగతి విద్యావంతుల చేతికివచ్చాయి. తమ రాజకీయభవిష్యత్తు సామాన్యప్రజలచేతిలో వున్నదనే స్పృహ వారిలో ఏర్పడింది. అందువల్లనే ఎక్కడకుపోయినా వారికి కనపడేది హరిజన గిరిజనాది సామాన్యప్రజలే; వారు మెలిగేది వారిమధ్యనే, వారు నిరంతరం పనిచేసేది వారి అభివృద్ధికోసమే; వారు సదా కలవరించేది వారినే! శాసనసభ్యుల దృష్టిలో ఇంత విప్లవాత్మకమైన మార్పుతీసుకువచ్చినవారిల్లో శ్రీమతి ఇందిరాగాంధీ. అప్పటినుండి శాసనసభ్యుడుగా ఎవరు ఎన్నికైనా ఇంట్లో కూర్చోడానికి, తమ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను, యోగక్షేమాలను విచారించకుండా వుండడానికి, అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపించుకోవడంలో పోటాపోటీగా కృషిచేయకుండడానికి వీల్లేకుండాపోయింది. ప్రజల్లో చైతన్యం పెచ్చుతున్న కొద్దీ ప్రజాప్రతినిధులు ఒళ్ళుదగ్గర పెట్టుకొని వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో నేటి పదకొండుమంది శాసనసభ్యుల మొదటి సంవత్సర కార్యకలాపాలను పరిశీలించుకోవలసివుంది. అయితే కొందరికి పత్రికల స్పృహ ఎక్కువ. అటువంటి వారు నిత్యం వార్తలలో కనపడుతుంటారు. కొందరికి తలవంచుకొని పనిచేసుకుని పోవడమే అలవాటు. అటువంటివారు పత్రికలలో దర్శనమివ్వరు అందువల్ల పత్రికల

—తరువ 6వ పేజీలో

సర్వేపల్లిలో జరుగనున్న రాజకీయ సమరానికి ఇందుకూరుపేట సభ రిహార్సలా?

జిల్లా రాజకీయాలలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకబోతున్నారు ఎమ్మెల్యేలు జె కె రెడ్డి సి వి శేషారెడ్డి. శాసనసభ ఎన్నికలవరకు ఆప్తమిత్రులుగా వుండిన వీరిద్దరిలో పరస్పరం ఏర్పడిన భేదాభిప్రాయాలు తీవ్రతగలిగిన రాజకీయ సమరానికి దారితీసేట్లున్నాయి. గత నవంబరువరకు జె కె రెడ్డి సి. వి. శేషారెడ్డి లిద్దరూ ప్రాణస్నేహితులవలె వుండేవారు. ఒకేమాట ఒకేబాట అన్నట్లుప్రవర్తించేవారు; ఒక ఇంటిసభ్యులుగా మెలిగేవారు. 1978 లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిదినాలనుంచి మొన్నటి ఎన్నికలవరకు ఇదేపరిస్థితి.

ఆ తర్వాత ఏమైందోగాని, పూర్వపు సాన్నిహిత్యం ఇద్దరిలోనూ కన్పించడం లేదు. అట్లని శత్రువులవలె బయటపడిందీ లేదు. కారాలునూరినా, మిరియాలునూరినా పంటిక్రిందనేతప్ప, కక్కిందంకూడా బయటకు రాలేదింతకాలం.

మొన్న 26 తేది ఇందుకూరుపేటలో జరిగిన స్టేట్ బ్యాంక్ ఋణమేళాలో ఆ తెర

జిల్లావార్తలు

తొలగిపోయింది. బ్యాంకు అధికార్లు పాపం అప్పులు పంచుకోవడానికి పెట్టుకున్న సభ ఇద్దరు ఎమ్మెల్యేలు తగవులు పెంచుకోవడానికి ఉపయోగపడింది. ఈ సభకు అనాహూతుడుగా హాజరైన జె కె రెడ్డిగారు ఆశ్చర్యకరంగా, చెన్నారెడ్డి ప్రభుత్వపు అసమ్మతివాదిగా తన గుర్తింపును నిలబెట్టుకోవడానికా అన్నట్లు-ప్రభుత్వ విధానాలను దుయ్యబడుతూ మాట్లాడారు. సబ్సిడీ బియ్యంధరను రు 2 లకు పెంచి, ఆ జనాకర్షక పథకానికి నిధుల దుబారా తగ్గించి, నీటి పారుదల వంటి అభివృద్ధికర ప్రాజెక్టులను చేపట్టమని కాంగ్రెస్ శాసనసభ్యులు సూచిస్తే చెన్నారెడ్డిగారు తన ఇమేజ్ పెంచుకోడానికి కిలోరేటు 1.90 లకు తగ్గించారని; స్లాబ్ విద్యుత్‌రేటును రద్దుచేసి ఐదు హార్స్‌పవరువరకు ఉచిత కరెంటు సరఫరా చెయ్యమని ఎవరూ అడగలేదని; ఏపని అడిగినా ప్రపంచ బ్యాంకుపేరుచెప్పి రాష్ట్రాన్ని అపహాస్యం పాలుచేస్తున్నారని జె కె రెడ్డి విమర్శిం

—తరువ 6 పేజీలో

జమీన్‌రైతు

ప్రపంచబ్యాంకు నిధులు

తెలుగుదేశం ప్రభుత్వం వున్నంతకాలం ఏ పథకం విషయం ప్రస్తావించినా నిధులులేవు అనే సమాధానం వినవస్తుండేది; చెన్నా రెడ్డి ప్రభుత్వం వచ్చినతర్వాత ఏ పథకం ప్రసక్తివచ్చినా ప్రపంచబ్యాంకు నిధులొస్తున్నాయన్న ప్రచారం జరుగుతూంది. పంటకాలువల్లో పూడిక తీసివేసినుంచి, పల్లెటూళ్ళ రోడ్లకు గుంటలు పూడ్చేపనివరకు ప్రపంచ బ్యాంకు నామస్మరణ చేస్తున్నారు నాయకులు.

తుపాను పీడితప్రాంతాలలో శాశ్వత రక్షణపథకాలు చేపట్టడానికి మొదటగా చెన్నారెడ్డిగారు ప్రపంచబ్యాంకు ప్రస్తావన తెచ్చారు. చికిత్స నిమిత్తం అమెరికా వెళ్ళడంతో ఆ విషయమై వ్యక్తిగత చర్చలు జరిపేందుకు వీలుచిక్కింది, అనుకున్నదానికంటే త్వరితంగా నిధుల మంజూరు జరిగిపోయింది. దానితో చెన్నారెడ్డిగారు ప్రపంచ బ్యాంకును అప్పుకు వెళ్ళడమంటే తెలిసినవారిదగ్గర చేబదులు తీసుకున్నంతసులభంగా భావిస్తున్నట్లున్నారు. రాష్ట్రంలో తలపెట్టే ప్రతి నూతనప్రాజెక్టునూ ప్రపంచబ్యాంకుతో ముడిపెడుతున్నారాయన.

పలురకాల జనాకర్షక పథకాలతో ఖాళీఅయిపోయిన ఖజానా మరోవైపు; కేంద్రం పరిస్థితికూడా అట్నే వుండడంతో, భారీ ప్రాజెక్టు లన్నీ కాగితాలపైతప్ప, ఆచరణకు రాలేకపోతున్నాయి. ఈ పరిస్థితులలో నిధుల సమీకరణకు ప్రక్కదారులు వెతుక్కోవడం సమంజసమైన నిర్ణయమే.

అయితే ఆ నిధులసేకరణ అప్పురూపంలో వుండడం ఆందోళనకల్గిస్తున్నది. ఏ బ్యాంకునుంచైనా అప్పుతీసుకోవడమంటే, దాన్ని తిరిగి తీర్చడానికి తగిన ఉత్పాదకత వుండాలి. వ్యక్తులైనా, ప్రభుత్వమైనా ఆదాయంవుంటేనే అప్పు తీర్చగలిగేది. అప్పుతోపాటు వడ్డీ కలిసివుంటుంది. తీర్చగలిగేకొద్దీ అసలు, వడ్డీకలిసి పాపం పెరిగినట్లు పెరుగుతాయి.

చెన్నారెడ్డిగారు తలపెట్టే పథకాలు ప్రజలకవసరమైనవేకాని, అన్నీ అనుత్పాదకాలు. రోడ్లు, మంచినీటివసతి, డ్రైనేజి వ్యవస్థ మెరుగుదలవంటి కార్యక్రమాలద్వారా ప్రభుత్వానికి లభించే ఆదాయం అటూ ఏమీవుండదు. పల్లెటూళ్ళ రోడ్లపై టోల్‌గేట్ పెట్టి పన్నువసూలు చేయలేరు; గ్లాసు మంచినీళ్ళకింత అని రేటుపెట్టి విక్రయించలేరు. ఆ పథకాలకు వెయ్యి, పదిహేనువందల కోట్లు అప్పుచేస్తే తిరిగి చెల్లించేది ఎట్లా? వాటితో సమానంగా ఉత్పాదకత కలిగిన పథకాలు వేటినీ తలపెట్టడంలేదు.

వ్యక్తులైతే, అప్పు కట్టలేనప్పుడు దివాలా ప్రకటించి, చేతులు వెల్లకిలా వేస్తారు. ప్రభుత్వాలు అపనిచేయలేవు. ప్రభుత్వ ఆదాయమంతా పన్నులరూపంలోనే రావాలి. ఇప్పుడు చెన్నారెడ్డిగారు చేస్తున్న వేలకువేల కోట్ల అప్పులను చూస్తుంటే, రానున్నరోజులలో ప్రజలపైన రాష్ట్రప్రభుత్వం ఎంత విపరీతంగా పన్నులు వడ్డించబోతున్నదో కదా అన్న భయాందోళనలు కల్గుతున్నాయి. కాంట్రాక్టర్లు వేసిన రోడ్లు ఆ మరుసటి గాలివానకే కొట్టుకపోవడం ఖాయం. కాని దానికోసం చేసిన అప్పుమాత్రం రాష్ట్రప్రజలను నిశ్చితరబడి పీల్చి పిప్పి చేస్తుంది.

చెన్నారెడ్డిగారు సదుద్దేశ్యంతోనే ఈ నిధులు సేకరిస్తున్న మాట నిజమే. అయితే అప్పుకు అంత తొందర, ఎంత ఇస్తే అంత తీసుకరావాలనే ఆత్రుత పనికిరాదు. ప్రపంచబ్యాంకు చేస్తున్న సహాయాన్ని పదిమందితో చర్చించి, సమగ్రంగా ఆలోచనచేసి, రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనంతోపాటు, అప్పు చెల్లింపుకు తగిన ఆదాయం సమకూరే పథకాలు చేపట్టడం అవసరం. తెలుగుగంగవంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టుకు ఆ నిధులువాడితే కొత్తగా పెరిగే ఆయకట్టునుంచి శిస్తులరూపేణా ఆదాయంపొంది, అప్పు చెల్లించవచ్చు. విద్యుత్ పథకాలకూ అప్పుచేయవచ్చు. పేదల్ల రాష్ట్రమూ, ప్రజలూ బాగుపడతారు. రోడ్లకు, మంచినీటి పథకాలకూ రాష్ట్రప్రభుత్వం తనకందుబాటులోవున్న వనరులనుంచే నిధులు సమకూర్చాలి.

వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకోవడానికి అలివిమాలిన అప్పులుచేసి రాష్ట్ర ప్రజలను పన్నులభారంతో క్రుంగదీయవద్దని చెన్నారెడ్డిగారికి మా మనవి.

జమీన్‌రైతు
29-11-1940
12 పేజీలు అణా

నెల్లూరులో సత్యాగ్రహుల అరెస్టు

ప్రతిదినము ఇండియాలో అనేకమంది సత్యాగ్రహం చేసి అరెస్టవుతున్నారు.

నెల్లూరులో ఇప్పటికి 4 గురు మాత్రమరెస్టయిరి. మొదటివారు యానాది టౌన్కా సుబ్బయ్య ఈయన నెల్లూరు యానాది అసోసియేషనుకు సెక్రటరీ. జవహర్లాలు కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను అందరికీ పంచి, 25వ తేది అరెస్టు అయినాడు. ఇతనికి 9 నెలలు కఠిన శైక్షు వేశారు. 27తేదిన వరసింహా, మద్రా సుబ్బయ్య అనే ఇద్దరు యానాదులు. వీరిరి పెంటయ్య అనే హరిజనుడు పై ప్రకారం గానే సత్యాగ్రహంచేసి అరెస్టు బనారు.

గోపాలురెడ్డిగారి అరెస్టు

28 తేది అనేది గోపాలురెడ్డిగారి జీవితంలో మరువరాని దినం. వీరు 4 పర్యాయములు జైలుకుపోతే, 4 పర్యాయాలా 28 తేదిన్నే అరెస్టు కావడం తటస్థించింది. అదొక అదృష్టం.

4 శిక్షల వివరం

అరెస్టు	శిక్ష	జుల్మానా
26-6-1930 8 నెలలు	జైలు	రు 60 లు
26-8-1930 6 నెలలు	కఠిన శిక్ష	—
26-6-1932 18 నెలలు	కఠిన శిక్ష	రు 60 లు
26-11-1940 12 నెలలు	కఠిన శిక్ష	రు1000లు

• • •

28 తేది బుచ్చిలో సత్యాగ్రహం చేస్తారని చుట్టుప్రక్కల గ్రామాలవారికి తెలియదుకదా-ఆ వూళ్ళోనే తెలియదు.

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఉదయం 7 గంటలకు నెల్లూరు నుండి బయలుదేరి 9-30 గంటకు బుచ్చిరెడ్డిపాళెం వచ్చారు.

అప్పటికప్పుడు రెండువేల మంది స్త్రీ పురుష జనం కూడింది. రెడ్డిగారి ఆప్తబంధువర్గము, స్త్రీ జనమంతా దూరంగా మిద్దెలమీద నుండి ఆశ్రుపూరిత నయనారవిందాల్తో అవలోకిస్తున్నారు .... షార్ట్‌హ్యాండు సబ్‌ఇన్స్‌పెక్టరు గడియారం 10 అన్నది. వెంటనే గోపాలయ్య పూజ్యపాదులు గాంధీ మీంటే నొసంగబడిన యుద్ధవ్యతిరేక నినాదాలు మూడు పర్యాయాలు చేశారు. సాయుధ పోలీసు ట్రాక్కు, సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంటుగారలు చూస్తున్నారు. గోపాలయ్య ప్లాట్‌ఫారం దిగి, యా ప్రజానసముద్రాన్ని తోసుకొని, బజారు పాళెంవైపు పోతున్నారు. గోపాలురెడ్డిగారంత పోడవుగల అధికారి అరెస్టుచేయాలి అని ప్రభుత్వ ఆజ్ఞ కాబోలు, అంత ఒడ్డు పొడుగు గల డిప్యూటీ సూపరింట్ గోపాలయ్య చెయ్యి పట్టుకొని ప్రభుత్వపు పేరు గుడుస్తూ రావయ్యా అని పిలిచారు. వెనుదిరిగి అందరూ పోలీసు ట్రాక్‌లో ఎక్కారు.

జమీన్‌రైతు ప్రతినిధి

జమీన్‌రైతు మద్రాసు ప్రతినిధి డి. సూర్యనారాయణ గారికి నవంబరు 8 తేదిన ఎగ్మూరు మేజిస్ట్రేటు మూడవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు 3 నెలలు కఠిన శిక్ష, 50 రూపాయలు జుల్మానా, జుల్మానా చెల్లించకపోతే మరి రెండు నెలలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

జిల్లాబోర్డు ప్రెసిడెంటు

నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంట్ వి. కోదండరామరెడ్డి అరెస్టయ్యారు.

కులాలకింత అని ఉద్యోగాలు పంచేయండి!

రోజుకొక పార్టీ, పూటకొక నాయకుడు పుట్టుకొనివచ్చి భారత ప్రజానీకాన్ని పీల్చి, పిప్పిచేసేస్తున్నారు. తమ స్వార్థం కోసం, తమ పదవులు నిలుపుకోవడంకోసం, అధికారం చేజిక్కించుకోవడం కోసం కులాల పేరుతో, మతాల పేరుతో దేశాన్ని చీల్చి, అరాచకం సృష్టిస్తున్నారు. దేశాన్ని సర్వనాశనంచేయడానికి వెనుకాడడంలేదు. ఓట్ల కోసం దేశాన్ని బందిపోటు దొంగల లాగా దోచుకుంటున్న నాయకమ్మన్యులను చూస్తుంటే-ఈదేశంలో రాజకీయాలను నిషేధించే రోజు ఎప్పుడువస్తుందా అన్న ఆలోచన కల్గుతున్నది.

రిజర్వేషన్ల సమస్యపై రాజకీయవాదుల ప్రవర్తనచూస్తుంటే మరీ కడుపు మండిపోతున్నది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు వుండరాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్తే, దాన్ని తుంగలోతొక్కి తమపాటికి తామే నిర్ణయాలుచేసుకుంటూ పోతున్న నాయకులను, ప్రభుత్వాలను ఏమనాలి? రిజర్వేషన్ల పేరుతో వందలాది అమాయక విద్యార్థులను బలితీసుకునేకంటే, దేశంలోని కులాలన్నిటినీ జాబితాగా తయారుచేసి, ఒక్కొక్కకులానికి ఇన్నిన్ని సీట్లని రిజర్వుచేసేస్తే సరిపోతుందికదా! కులాలవారీ వర్గాంటేజీలు నిర్ణయించేస్తే రిజర్వేషన్లనే తగవు వుండదుకదా!

నెల్లూరు —ఎస్. రామారావు

అసమర్థ ప్రతాపుడు

స్వతంత్ర భారతదేశపు ప్రధానులలో ఎవ్వరూ శ్రీ విశ్వనాథ ప్రతాపసింగువలె పొర్లుస్తమానం నీతిగర్జనలు చేయలేదు; ఒక్క ఎన్.టి.ఆర్ మినహా మరే నాయకుడూ అన్ని నాటకలంగిములు ప్రదర్శించలేదు; ఇంకెవ్వరూ ఆయనవలె టోపీ ధరించి, ఫుల్‌మేకప్‌తో తయారై, శ్రీ ఉపేంద్ర దర్శకత్వంలోని మూకదర్శక తెరపై నిత్యదర్శనాలుచేయలేదు. ఎవ్వరూ

జమీన్‌రైతు

ఆయన వన్నినన్ని నీరవుడైత్తుగడలు వన్నలేదు తన స్వార్థంకోసం, ఎంతటి నమ్మకద్రోహానికైనా పాల్పడదమేకాకుండా, ఓట్లకోసం దేశాన్ని ఎన్నివర్గాలుగానైనా నరే చీల్చడానికి ప్రయత్నించలేదు.

ఈ అసమర్థ ప్రతాపుని అసలురంగు ఇప్పుడు బయటపడింది. దేశ ప్రజలు తన పీడవదిలించుకోవాలనే త్వరనిశ్చయంతోవున్నారని తెలిసినా రాజీనామా చేయడానికి మొండికేసూ, కాంగ్రెస్ తో సహా అన్ని రాజకీయ పార్టీలలోని వారికే

—తరువాయి 6 వ పేజీలో

నెల్లూరుకు కృషి విజ్ఞాన కేంద్రం రాబోతూంది!

వ్యవసాయరంగానికి సంబంధించి నెల్లూరుకు అత్యంత ప్రయోజనకరమైన సంస్థ ఒకటి రాబోతున్నది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో కృషి విజ్ఞానకేంద్రం ఒకటి మంజూరైంది; దానికి యాభై ఎకరాల భూమి కావాలి; ప్రభుత్వం దానిని మంజూరు చేసిన వెంటనే ఈ కేంద్ర నిర్మాణం ప్రారంభమవుతుంది.

ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ (ఐ.సి.ఎ.ఆర్) ఆధ్వర్యాన నెలకొల్పబడే ఈ కృషి విజ్ఞానకేంద్రాలు మనరాష్ట్రంలో ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, అనంతపురం, చిత్తూరు, వరంగల్ జిల్లాలలో ప్రారంభించబడ్డాయి. ఏలూరులో అటువంటి కేంద్రం అన్ని సౌకర్యాలను సమకూర్చుకొని, సమగ్రరూపంతో చక్కగా పనిచేస్తున్నది. వరంగల్ జిల్లాలోని కృషివిజ్ఞాన కేంద్రానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ శ్రీ రఘోత్తమరెడ్డి విలువైన తన స్వంత భూమి వందఎకరాలు విరాళంగా ఇచ్చారట. అందులోని తోటల ఫలసాయమే సంవత్సరానికి రెండులక్షలరూపాయలు వస్తుందట. రాష్ట్రంలో మంజూరైన ఆరవ విజ్ఞాన కేంద్రం నెల్లూరు.

కృషివిజ్ఞానకేంద్రం వ్యవసాయ రంగానికి సంబంధించి అన్నిశాఖలతో అన్ని హంగులతో పరిశోధనలేని ఒక వ్యవసాయ పరిశోధనాలయం రూపంలో వుంటుంది. మెట్ట, మాగాణి పంటలు సంబంధించి అన్నిరకాల పైర్ల సాగుపద్ధతులు, ఎరువుల వాడకం, సస్యరక్షణ చర్యలవరకు అన్నిదశలలో 'ఏ' మొదలు 'జడ్' వరకు రైతు బృందాలకు ప్రత్యక్షమైన శిక్షణ ఇవ్వబడుతుంది; బోధన జరుగుతుంది. పరిచి తీసుకుంటే విత్తనాల ఎన్నిక మొదలు, వాటిని వృద్ధి చేయడం, నారుమడి తయారుచేయడం విత్తనాలు చల్లడం, వేసేటు అనుకూలంగా భూమిని తయారుచేయడం, నారు వేత, వివిధకాలాలైన తెగుళ్ళు. వాటి నివారణకు మందుల వాడకం, స్ప్రేయర్లను రైతులే రిపేరుచేసుకోవడం, కోత, నూర్పిడి వరకు అన్నివిషయాలలో శాస్త్రీయంగా బోధనతో

కాకుండా ప్రత్యక్షశిక్షణకూడా ఇవ్వబడుతుంది. ఒక్క పైర్ల వరకేకాదు, వ్యవసాయానుబంధమైన పశుపోషణ, పాలవుత్పత్తి, గృహవిజ్ఞానం (హోమ్ సైన్సు), వుద్యాన కృషి వంటి రంగాలలో కూడా రైతులను విజ్ఞానవంతులను చేస్తారు. దేవలు, కోళ్ళ పెంపకం వంటివి ఎక్కువగావుంటే వాటికి సంబంధించి కూడా ఈ కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణగరపబడుతుంది. ఆయా రంగాలనుబట్టి శిక్షణ స్వభావాన్నిబట్టి శిక్షణ కాలపరిమితి మూడురోజుల నుండి పదిహేను రోజులవరకూ వుంటుంది. వ్యవసాయ రంగటకో అన్నిశాఖలకు సంబంధించిన నిపుణులు ఈ విజ్ఞాన కేంద్రంలో వుంటారు. శిక్షణ సమయంలో రైతులకు ఉచిత భోజన, నివాసవసతి కల్పించబడుతుంది. ఈ విజ్ఞానకేంద్రంలో శిక్షణకు జిల్లావ్యాప్తంగా రైతులబృందాలు దశలవారీగా ఎన్నిక గావింపబడతారు.

దీని మెట్టమొదటగా కావలసింది యాభై ఎకరాల మంచిభూమి. ఈ భూమి అంతా మాగాణిగా వుండవలసిన అవసరం లేదు; కొంత మాగాణి, కొంత మెట్టగా వుపయోగించేట్లుండాలి. నీటివసతిమాత్రం వుండితీరాలి. ఈ కేంద్రం నెల్లూరుపట్టణానికి 20 కిలోమీటర్ల పరిధిలో వుంటే అన్ని విధాల వుపయోగమని వ్యవసాయశాఖాధికారి అభిప్రాయం. భూమికోసం కలెక్టరుగారికి వ్రాసివున్నారట. కానీ కలెక్టరుగారింకా ఏ ప్రదేశాన్ని సూచించినట్లులేదు. నెల్లూరుకు 20 కిలోమీటర్ల దూరంలో నీటివసతి గలిగి ఒకేచోట 50 ఎకరాల విస్తీర్ణంగల్గిన ప్రభుత్వభూమి లభ్యంకావడమనేది కష్టమే. అటువంటి ప్రదేశం

—కొరకు 9 వ పేజీలో

సణుగుడు

● గోబెల్స్ గోరినుండి లేచివచ్చి శీనయ్యను అభినందిస్తాడు!

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి పేరు వింటే వారికి ఒకప్పుడు అలనాటి గోబెల్స్ గుర్తుకువస్తాడు. పునర్జన్మలమీద నమ్మకం లేదు కాని, వుంటే మాత్రం ఆ "ప్రపంచ ప్రసిద్ధ పురుషుడి" ఆత్మ ఏదో ఈయన కాయంలోకి ప్రవేశించిందని చెప్పినా తప్పు లేదు.

పాంఫ్లెట్ అని గాలిలోనుంచి దేవతా విగ్రహాలు, మ్యాజిక్ రాకెట్లు సృష్టించే వాళ్ళలాగే శూన్యంనుంచి సంచలనాత్మక వార్తలు పుట్టించి, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన ఆ గోబెల్స్ కూడా శ్రీనివాసులు రెడ్డిగారి ఘనత వింటే గోరినుంచి లేచివచ్చి అభినందించి వెళ్ళక ఖాయం.

నెల్లూరు పాలిటెక్నిక్‌లో 'న్యూసెన్స్ ఫెలోస్' సంఖ్య పెరిగిపోయిందనికాబోలు ఈమధ్య శ్రీనివాసులురెడ్డిగారు శ్రీ లక్ష్మీనివాసంలో పత్రికా సమావేశాలు జరపడం లేదు. చెప్పింది చెప్పినట్లు, తిరిగి ప్రశ్నలు వేయకుండా వ్రాసుకునే భాగ్యనగరం పాత్రికేయ సోదరులనుమాత్రం ఆయన గారి వాక్‌చమత్కృతిని చక్కపేయంగా నే అర్థమయ్యాయి. కుతూహలం. వినమ్రంగానే కత్తికలాలని చూడగానే ఆయనకు పూనకం వచ్చేస్తుంటుంది. ఆ వాక్ప్రవాహానికి అడ్డు తగలనివాడు వున్నప్పుడు, ఎ.కె.47 రైఫిల్‌లో నుంచి తూటాలు రాల్చినట్లు, మాటలవర్షం కురిపించేస్తాడు ఈ క్షణంలో శ్రీరామచంద్రుని పొగిడినవాడిని, మరుక్షణంలో

డోలేంద్ర

రావణాసురుడిగా చిత్రించి, ఎదుటివారిని నమ్మించగల చాతుర్యం కలిగినవాడు కాబట్టి, ఆయన ప్రెస్ కాన్ఫరెన్సులు భలే రంజుగా వుంటాయి.

అటువంటిదే మొన్న హైదరాబాద్‌లో 'దినకాలు'కు వ్యంగ్యంగా విమర్శిస్తూ జరిపిన ప్రెస్ కాన్ఫరెన్స్, తనను విమర్శించే వాళ్ళు, తనవ్యక్తిత్వానికి చేటుచేయడానికి ప్రయత్నిస్తున్నారని బుకాయించడం శ్రీనివాసులురెడ్డికి సరదా! ఎస్.పి

—కొరకు 8 వ పేజీలో

కస్తూరిదేవినగర్ ఏమిచూశారు, ఎన్టీఆర్ నగర్ అగచాట్లు తిలకించండి!

కస్తూరిదేవి నగర్‌లో 'వరద' గురించి గతవారం వ్రాసిన వార్తపై ఆ నగరంలోని 'మేధావు'ల స్పందన ఏమిటో తెలియదు గాని, ఇతర ప్రాంతాల పౌరులు మాత్రం మా మీద కస్సుబుస్సులు పోయారు. ఆ వరదేమిచూశారు. పెన్నానది పిల్లకాలువంత కూడా లేదు, మా ఎన్టీఆర్ నగర్‌కు ఒకసారి రాండి, గోదావరి వరదలను నెల్లూరులో సృష్టించిన నమూనాను చూపిస్తాం. అన్నారొక ఎన్టీఆర్ నగరవాసి. మా మున్సిపాలిటీ మీకంటికి కన్పడలేదా అని నిలదీశారొక పౌరుడు.

ఎన్టీఆర్ నగర్‌లో వానాకాలం పడుతున్న అగచాట్లు చెప్ప చేసే అయ్యోపాపం అనిపిస్తున్నది. ఇక అనుభవించేవారికి ఎంత బాధగావుంటుందో చెప్పలేము. కలెక్టర్ శ్రీ కె. రాజు పుణ్యమా అని ఏర్పడిన కాలనీ ఇది. బైపాస్‌రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభింపజేయడానికి సర్వేపల్లి కాలువగట్టుపై స్థిరనివాసం ఏర్పరచుకున్న వందలాదికుటుంబాలవారిని ప్రతిమాలి, బామాలి, నచ్చచెప్పి, ఒప్పించి, మంచితనంతో ఎన్టీఆర్ నగర్‌కు తరలించారు. పేదోళ్ళకుదకు పోయేనాటికి దానికి పేరులేదు. చేర్మన్ శ్రీ టి. రమేష్ రెడ్డి అన్నగారిపై తనకున్న స్వామిభక్తిని చాటుకోవడానికి, తనకు రాజకీయ పదవీయోగం కల్పించినందుకు ఋణం తీర్చుకోవడానికి ఈ ప్రాంతానికి ఎన్టీఆర్ నగర్ అని నామకరణం చేశారు.

కాసనసభ ఎన్నికలవరకు ఈ ఎన్టీఆర్ నగరవాసులు ప్రత్యేక హోదాగా రాజకీయవాదుల ఆదరణపొందారు. ఇక్కడ శాశ్వత గృహనిర్మాణ కాలనీ కట్టాలని అధికారులు తలపెడితే, రమేష్ రెడ్డి జె.కె.రెడ్డి లిద్దరూ మార్జినమనీ సమకూర్చడానికి పోటీలుపడ్డారు. కొన్ని లక్షల అడ్డంచెప్పినా వినకుండా మునిసిపల్ కౌన్సిల్ ఖజానానుంచి 11 లక్షలరూపాయలు చెల్లించారు. పెద్దఎత్తున రోడ్లనిర్మాణానికి ప్రయత్నాలుచేశారు. నోటికొచ్చిన వాగ్దానాలు చేశారు.

ఎన్నికలు పూర్తి కాగానే ఒక్క వాయిదా కూడా చెల్లించలేదు. రమేష్ రెడ్డిగారు

సింహపురి

ఆ 'నగరం' తన మునిసిపల్ పరిధిలో వున్న సంగతే కాదు, దానికి తాను ప్రాణమిచ్చే ఎన్టీఆర్ పేరుపెట్టిన విషయంకూడా మర్చిపోయారు. ఎన్టీఆర్ నగర్ ఇప్పుడు అగచాట్లనగరంగా మారిపోయింది. అనాథపురంగా మిగిలిపోయింది. మొన్నటి వానలకు వాళ్ళ ఇళ్ళలోకి మోకాటిలోతు నీళ్ళు వచ్చాయి. రోడ్లన్నీ కాలువలుగా మారిపోయాయి. ఎత్తుగా మట్టి తోలుకొని కట్టిన ఇళ్ళలోకూడా రోడ్లలోని నీరివల్ల ఊటెక్కి నీళ్ళు చేరాయి. ఆ పది పదిహేను రోజులు ఆ నగరంలోని వారు పడిన బాధలు పగవారికైనా వద్దనిపించాయట.

మమతా నర్సింగ్‌హోం వెనుకవున్న మున్సిపాలిటీకూడా దీనికేమీ తీసిపోదు. రోడ్లు అన్నవి గుర్తుకుకూడా లేని ప్రాంతమది. మాగాణిపొలాల్లో కట్టినకాలనీ కావడంతో, రైలుకట్టకు పడమటివైపునుంచి వచ్చే వెల్లువ తా ఈ పాలెంమీదుగానే పోతుంది. అవి సర్వేపల్లి కాలువలో కలవడానికి వెళ్ళేదారిలో ఇప్పుడు దారాళంగా కట్టడాలు ఇళ్ళుకట్టడానికి మట్టితోలి ఎత్తుచేయడంవల్ల వాటికి నీళ్ళు ఎగదన్ని రైలుకట్టవైపువుండే ఇళ్ళలోకి చొరబడుతున్నాయి. సరైన డ్రైనేజీ వసతికూడా లేదు.

టౌన్‌లో ఇటువంటి మునక నగర్‌లు, కాలనీలు అసంఖ్యాకంగావున్నట్లున్నాయి.

—కొరకు 8వ పేజీలో

నెల్లూరు వార్తలు

విలక్షణుడు

వర్షం

[illegible] మూడురోజులపాటు వర్షం కురిసింది; 26 తేది అయితే [illegible] [illegible] నెల్లూరు [illegible]

జనార్దనరెడ్డి

[illegible] శ్రీ జనార్దనరెడ్డి [illegible] నెల్లూరు [illegible]

మారిషస్‌కు గోపాలరెడ్డి

మారిషస్‌లో [illegible] తెలుగుమహాసభ [illegible] డాక్టర్ [illegible] గోపాలరెడ్డిగారు 'గెస్ట్ ఆఫ్ ఆనర్' ప్రత్యేక ప్రతిపత్తితో [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] గోపాలరెడ్డిగారు [illegible]

జనార్దనరెడ్డికి అమెరికా కోడలు

[illegible] మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి [illegible] కుమారుడు భరత్‌కుమార్ అమెరికా [illegible] (డిసెంబరు 1 తేది) అమెరికాలో వివాహమాడబోతున్నారు. [illegible] భరత్‌కుమార్ [illegible] [illegible] నగరంలో. [illegible] నేదురుమల్లి [illegible] [illegible] తల్లిదండ్రులకు [illegible] ద్వారా [illegible]

భరత్ కుమార్, [illegible] [illegible] అమెరికా యువతిని వివాహమాడిన నెల్లూరు యువకులలో భరత్ [illegible] అమెరికా యువతిని [illegible] నెల్లూరీయుడు శ్రీ ఎ. వి. రెడ్డి ([illegible]).

[illegible] పెద్దకొడుకు [illegible] రాజకీయ నాయకులు ఈ విషయంలో జనార్దనరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి. ఆయనకు నలుగురు కుమారులైతే వారిని రాజకీయాల దరిదాపులకు కూడా రానివ్వకుండా, అందరినీ [illegible] విద్యావంతులుగా, [illegible] [illegible] అమెరికాలో [illegible] అమెరికాలో ఎం. బి. ఎ. చదువుతున్నారు; [illegible] శ్రీ జనార్దనరెడ్డి [illegible] అభినందనీయుడు [illegible]

జస్టిస్ వ్యాఘ్రేసతి మృతి

హైకోర్టు న్యాయమూర్తి, నెల్లూరు జిల్లా [illegible] శ్రీ [illegible] వ్యాఘ్రే సతీమణి శ్రీమతి [illegible] (68) 26 తేది నెల్లూరు గెస్ట్ హౌస్‌లో గుండెపోటుతో [illegible] కన్నుమూసింది.

శ్రీ వ్యాఘ్రే జిల్లాపర్యటన పూర్తిచేసు[illegible] హైదరాబాదుకు [illegible] కలెక్టరుగారు శ్రీ వ్యాఘ్రే [illegible] [illegible] శ్రీ వ్యాఘ్రే [illegible] ఆయన కుమారుడు [illegible] శ్రీ వ్యాఘ్రే [illegible]

కలెక్టరుగారు హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో [illegible] నెల్లూరుకు వచ్చిన శ్రీ వ్యాఘ్రే [illegible] [illegible] అధికారులు కూడా [illegible]

[illegible] శ్రీ వ్యాఘ్రేకు, ఆయన కుటుంబానికి [illegible] సంతాపాన్ని [illegible] చేస్తున్నది.

వెన్నెలకంటి వర్థంతి

స్వాతంత్ర్య సమరయోధుడు, [illegible] గిరిజనుల పాలిట దైవసమమైన [illegible] వెన్నెలకంటి రాఘవయ్యగారి [illegible] వర్ధంతి 24 తేది నెల్లూరులో జరిగింది.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. వి. రామశర్మ [illegible] రాఘవయ్యగారికి [illegible] ప్రసంగించారు

రాఘవయ్యగారి వర్ధంతిని [illegible] రామమూర్తి [illegible] [illegible]

అమరజీవి పొట్టి శ్రీరాములు [illegible]	

నీటిమట్టం

సోమశిల (30 తేది) 87.8 [illegible]

.. [illegible] 98947 [illegible]

సంగం ఆనకట్ట పైన	9.8 అ
నెల్లూరు ఆనకట్ట పైన	9.8 అ
[illegible]	30.1 అ
[illegible] ..	9.1 అ
నెల్లూరు [illegible]	16.1 అ

[illegible] ప్రవహిస్తున్నది ☆

స్మృత్యంజలి

అమరజీవి

కూరపాటి రామచంద్రారెడ్డిగారు

M A BL

సంస్మరణ 6-12-90 తేది

[illegible]

-ఎం. [illegible]

సోదరి

డాక్టర్ కె. [illegible] M D., D. C. H.

సివిల్ [illegible]-నెల్లూరు ఫోను: 6787.

పినాకినీతీరం

(2వ పేజీ తరువాయి)

[illegible]

... కాగానికి శ్రీ [illegible] వేశారావే!

[illegible]

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్, బాలాజీనగర్, డోర్ నం. 20/89 గల 88 అంకణముల స్థలం అందులోని క్రింది పైన 27 అంకణముల కట్టబడి గల మిద్దె ఇల్లు అమ్మబడును.

వివరములకు : అదే ఇంట్లో

పి. విశ్వేశ్వరశాస్త్రి గారిని

కలవండి.

[illegible]

... కూడా సందర్శిస్తూ, నిత్యం ఏదో ఒక సమస్యచేపట్టి పోరాడుతున్నారు. కలెక్టరు గారి సహకారం వుండడంతో పరిష్కారం ఏదో చేయగలుగుతున్నారు. పెంచలయ్య వంటి సేవాసుర కిగల శాసన సభ్యుడ్ని ఆ నియోజకవర్గం ఇక్కడివరకు పొందలేకపోయింది. స్వర్గీయ బెజవాడ పేరారెడ్డి గారి సమితి అధ్యక్షునిగా, పెంచలయ్యగారి శాసనసభ్యత్వం చైతన్యవంతంగా వుంది.

సర్వేపల్లి శాసన సభ్యుడు శ్రీ సీ. వి. శేషారెడ్డి శాసనసభ్యుడుగా తనకు తానే సాటి! అతను ఫుల్ టైం శాసనసభ్యుడు. తన్నికళ్ళ స్నానంతో ఉదయం ఐదుగంటలకు పూళ్ళమీదకు బయలుదేరితే మరలా రాత్రి ఎప్పటికో ఇంటికి చేరేది! ఆ ఎర్ర జెండు, అర ఛొక్కా ఆ ఉత పంచ, ఆ సూట్కేసు, అ'నమస్కారం', — శేషారెడ్డి ట్రేడ్‌మార్కులివి!

[illegible]

అధిష్టానవర్గం

(మొదటి పేజీ తరువాయి)

[illegible]

ప్రసన్న బాణం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకొని 'ప్రసన్న బాణం' సాగించిన అసలీ పాదా [illegible] ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సాక్ష్యాలు సేకరిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. నెల్లూరు, గూడూరులో ప్రసన్నకుమార్‌రెడ్డి ముఠాలు తయారని, బదిలీలు, ప్రమోషన్లు, కాంట్రాక్టుల పేరుతో పెద్దగానే లబ్ది పొందారని నెన్నావర్గీయులు ఆరోపిస్తున్నారు. నెన్నారెడ్డి అమెరికానుంచి తిరిగి రారని, ఒకవేళ వచ్చినా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగరని ప్రచారంచేస్తూ కాబోయే ముఖ్యమంత్రి తానేనని శీనయ్య నమ్మించి ఇంజనీర్లు, ...

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, పట్టణవు నడిబొడ్డున స్టేట్ బ్యాంక్ ఎదురుగా, జిల్లాపరిషత్ ఆఫీసు ప్రక్కన, అరాప్పేట్ [illegible] ఇంటి నెం 18/66 గల ఎత్తయిన ప్రదేశమున మొత్తం 60 అంకణముల స్థలమునందు కట్టబడిన 50 అంకణముల కట్టబడిగల మిద్దె ఇల్లు అమ్మబడును వివరములను క్రింది అడ్రసును సంప్రదించగలరు.

జి. యస్. హరనాథ్

C/o. ఎ. పి. జయరామ్ (రిటైర్డ్ డి. యస్. పి.)

24/1641, వర్గాపేట్ - నెల్లూరు-524 003 ఫోన్ : 26464

... ఇప్పటికే "శీనయ్య కట్టాను" తయారు చేశారట ఇంటెలిజెన్స్ సాక్ష్యంతో సహా శీనయ్య అవినీతి చిట్టాను రాజీవ్‌గాంధీకి పంపుతున్నట్లు [illegible] కథనం. ★

శీనయ్య

(మొదటి పేజీ తరువాయి)

యంలో మెత్తబడ్డారని అంటున్నారు. శీనయ్య ఉద్వాసన విషయమై ఇంతవరకు గ్రీన్‌సిగ్నల్ రాకపోయినప్పటికీ రేపో మాపో అధిష్టానవర్గం తనమాట మన్నిస్తుందని చెన్నారెడ్డి గట్టిగా నమ్ముతున్నారట. ★

జనవాణి

(3వ పేజీ తరువాయి)

రాయజారాలు పం పి. చేరాలుచేసి, నిర్లజ్జగా, పదవిని పట్టుకొని ప్రాకులాడిన మహానుభావుడాయన. జనసంఖ్య నయవంచకుల నాటకాలు ఎంతోకాలం చెల్లవని నిరూపించడం ద్వారా తన రాజకీయ వివేకాన్ని రుజువుచేసుకున్నారు ప్రజలు దేశానికి ఇదొక శుభసూచక పరిణామం.

తిరుచానూరు — డి. వెంగళ్రాయులు

జిల్లావార్తలు

(2వ పేజీ తరువాయి)

రాదు. పదివేలరూపాయల అప్పు పత్రాన్నికూడా ఆయన ఎద్దేవాచేశారు.

అయితే అర్ధాంతమూల్లాడిన సి వి శేషారెడ్డి ప్రసంగమంతా జెకె రెడ్డి చేసిన నిమ [illegible]

[illegible]

అది జ్యాంతు సభ కాబట్టి. సి వి శేషారెడ్డి చురకలకు సమాధానం చెప్పే అవకాశం జె కె రెడ్డికి మళ్ళీ లభించలేదు. సభ ముగిసిపోయింది.

ఇద్దరు ఎమ్మెల్యేలూ సర్వేపల్లి నియోజకవర్గ వాసులే! ఇద్దరికీ ఆ నియోజకవర్గంపై భవిష్యత్ ఆశలు కూడా వున్నాయి: ఇద్దరి అనుచరులూ ఆ ప్రాంతీయులే శత్రువులుగా మారిన ఈ ఇద్దరమిత్రులు రాబోయే రోజుల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో చేయబోతున్న రాజకీయ సమరానికి ఈ సభను రిహార్సల్‌గా వాడుకున్నట్లున్నారు. రాజకీయ క్రీడా వినోదాలాభిలాషులకు చూడచక్కని మల్లయుద్ధ ప్రదర్శనలు నిర్వహించి కనువిందుచేస్తారో, తడిసిన దీపావళి టపాసులమాదిరి తంటాలుతాస్తూ తుస్సుమంటాయో వెండి తెరమీద వేచిచూడాలి! ★

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, పంతులవారివీధి, కూరగాయల మార్కెట్టు ప్రక్కన 18/240 నెంబరు గల 82 అంకణములలోని 26 అంకణముల కట్టుబడిగల మిద్దె.

వివరములకు —

ఫోను : 28510

: 28415

"శివరాత్రి"లో శరత్‌బాబు

డబ్బింగ్ సినిమాలకూ ఇది అయ్యప్ప సీజన్!

కార్తీకమాసం సినిమారంగంలో చాలా మంది తులసిమాలలు వేసుకని శబరిమలైకు వెళ్లాతున్నారు; ఇదిలా అయ్యప్పస్వామి పరిశ్రమ సంబంధించిన చిత్రాలకూ ఇదే సీజన్‌గా వుంది; ఇది వ్యాపారం. "మణికంఠన్, మకరజ్యోతి, శ్రీ అయ్యప్పన్" అనే మూడు తమిళ చిత్రాలు విడుదలయ్యాయి. వీటిలో రెండు తెలుగులో డబ్ చేయటం దానికి సన్నాహాలు జరుగుతున్నాయి. "మణికంఠన్" లో "శబరిమలై ఇరుముడి" తో వెళ్తున్న అమితాబ్ బచన్, నటి మహానటి, కన్నడ హీరో రాజకుమార్, గంగై అమరన్ కనిపిస్తారు దీనికి ఎక్కువ రేటు చెప్తున్నట్లుంది గమిళ నిర్మాతలు.

"అక్షర"

పేరైనా కొత్తదనం వుండాలని కమల హాసన్ తన ఇంటి మొదటి కూతురి పేరు శ్రుతి అయితే, రెండో కూతురికి 'అక్షర' అని పేరు పెట్టాడు. ముందు 'స్నేహిత' అని పెట్టాలనుకున్నాడట. తక్కిన విద్యావంతురాలవుతుందేమోనని 'అక్షర' అని నామకరణం చేశాడట.

మద్రాసు సినిమా వార్తలు

ప్రేమలో పడ్డ తార

పలు మలయాళ చిత్రాల ఛాయాగ్రాహకుడు రాజీవ్‌మీనన్ స్వరూపి ఇతను గగనంలో కొందరు తారలకు బాయ్ ఫ్రెండ్ కూడా. కొత్తగా ఇతగాడి మోజులో పడిన నటి గౌతమి! తనకు పెళ్ళంటూ జరిగితే అతనితోనేనని గౌతమి ఇంట్లో ఒకటే పోరు పెడ్తోందట రాజీవ్ ఏ షూటింగ్ స్పాట్‌లో ఉన్నా అక్కడికి గౌతమి తన పనులన్నీ మానుకుని చేరుకుంటోంది. ఇందువల్ల నిర్మాతలు కూడా ఇబ్బందులకు లోనవుతున్నారు. వర్తమానం ఎలా ఉంటు దో వేచి చూడాలి మరి. ఈ విషయం గురించి గౌతమిని అడిగితే, "ఇవి రానిస్టోర్ వాళ్ళు పుట్టిస్తున్న పుకారులు. గత నెలలో ఒక వారంలో కమలహాసన్, రజనీకాంత్‌లాంటి హీరోల సరసన అయిదారు చిత్రాలలో బుక్ అయ్యాను దానితో కొందరికి ఈర్ష్య కల్గింది. మరో మూడేళ్ళ వరకు పెళ్ళి వస్తే లేదు," అంది. అంటే అంత వరకు బాయ్ ఫ్రెండ్ ఉండడం విడ్డూరం కాదని ఆమె అభిప్రాయం కాబోలు!

ఎన్. టి. ఆర్. స్టేట్‌మెంట్‌కు నిర్మాత ఖండన

"విశ్వామిత్ర" డబ్బింగ్ చెప్పడానికి ఇటీవలే మద్రాసు వచ్చిన ఎన్.టి. రామారావును పలువురు పరిశ్రమ ప్రముఖులతోపాటు పాత్రికేయులూ కలుసుకోవడం జరిగింది. "హైదరాబాదులో తెలుగు చిత్రపరిశ్రమ వేళ్ళూనుకొనేలాచేసేందుకే మేమంతా కృషిచేశాం. ఇప్పటివరకూ, చేయగల్గినంత వరకూ

—తరువాత 9 వ పేజీలో

చిరంజీవిని చూచేసరికి 'ఊలి'కి ఒళ్ళుతెలియలేదు!

హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో కాంగ్రెస్ ప్రముఖుడు హెచ్. కె. ఎల్. భగత్‌కు స్వాగతం చెప్పే కార్యకర్తలు విజయలక్ష్మికి అప్పగించబడింది అమె ఒక 'బొకే'ను చేతబట్టి వి.ఐ.పి లాంజ్‌లో ఎదురు చూస్తుండగా మద్రాసుకు బయలుదేరబోతున్న హీరో చిరంజీవి అకస్మాత్తుగా అమెకు కనిపించాడు. అంతే, తన అభిమాన హీరో కనిపించగానే ఉక్కిరి బిక్కిరి అయిపోయిన ఆమె అప్రయత్నంగా తన చేతిలోని పుష్పగుచ్ఛాన్ని చిరంజీవికి ఇచ్చేసింది. ఆ తర్వాత భగత్‌కు వొట్టి చేతులతోనే స్వాగతం చెప్పిందట.

సితార తలబిరుసుతనం

నాలుగైదు తెలుగుచిత్రాలు రావడంతోటే సితార కళ్ళు నెత్తికెక్కాయని చాలా మంది నిర్మాతల ఆరోపణ కాల్‌షీట్ల గురించి మాట్లాడడానికి ఆమె ఇంటికి వెళ్తే, "నన్ను చూడాలంటే ముందుగా ఫోన్‌లో అపాయింట్‌మెంట్ ఫిక్స్ చేసుకుని మరీ రావాలి" అంటుందట పెద్ద హీరోలు పరిస్తే వస్తే, "వాళ్ళ సరసన నటించినంతమాత్రాన నేను గొప్ప ఆర్టిస్టును కానా? వాళ్ళ పక్కన ఏక్ట్ చేయాలనే దురద నాకేమాత్రం లేదు"! అంటుందట. ఆమెకు కథ వినిపిస్తే, తన 'అంకుల్, ఛాయాగ్రాహకుడు శివన్‌దాస్ ఆమోదించాలని చెప్తుందట అందుకే కొందరు నిర్మాతలకు ఇటీవల ఆమెపై కోపం ఏర్పడింది.

కుష్‌బూకు అపరాధం

మద్రాసు మహాలింగపురంలోని పోలీ

—తరువాత 9 వ పేజీలో

సాహితీ విలువలకు సంగీత సుగంధమద్దిన మంచి చిత్రం

అంకితం

చిత్ర సమీక్ష
గిద్దలూరు గోపాలరావు

ద్రోణాచార్యుం మూర్తిరమైన కోరిక మేరకు ఏకలవ్యుడు తన బొటనవ్రేలిని గురుదక్షిణగా అతనికి సమర్పిస్తాడు. ఇది మహాభారతంలో చిరస్మరణీయమైన సంఘటన. ఏకలవ్యుడు తన బొటనవ్రేలిని ద్రోణాచార్యునికి నిస్సంకోచంగా అర్పించటంలో త్యాగముంది; గురుభక్తి వుంది; త్యాగంవుంది. ఇవి ఆ శిష్యునికి అమరత్వాన్ని సంపాదించి పెట్టాయి. అతని త్యాగని చరిత్రపుటల్లో శాశ్వతంగా భద్రపరచాయి.

ఆదర్శనీయమైన ఏకలవ్యుని గురుభక్తిని, త్యాగాన్ని సూచనప్రాయంగా తీసుకొని "అంకితం" చిత్రం కె. రాఘవ నిర్మించారు ఎలా సంపాదించినా డబ్బున్నవాడే ధన్యుడని, శాస్త్రీయ సంగీతం నమ్ముకున్నవాడు దరిద్రుడనిపించుకుంటాడని చేసి చెప్పారు ఈ సినిమాలో. ఈనాటి తెలుగు సినిమాలను దృష్టిలోపెట్టుకొని ఈ సినిమాను చూడకూడదు. ఎందుకంటే ఇందులో రకరకాల ఫైటింగులు, బ్రేక్ డ్యాన్సులు, అర్ధనగ్నదృశ్యాలు ద్వంద్వార్థపు పాటలులేవు కొంతవరకు దర్శకుడు కె. విశ్వనాథ్ చిత్రాలను మనసులో వుంచుకొనిచూస్తే ఈ సినిమాదూరగ బుద్ధి పుట్టింది.

ఈ చిత్రనిర్మాత కె. రాఘవ ప్రముఖ నిర్మాతగా పేరున్నవాడు. కొత్తదనం ప్రోత్సహించాలి అంటారాయన అని అతని అభిలాష. అందుకోసం అతను కొత్త కంఠం కోసం, కొత్త గళం కోసం, కొత్త కథకోసం, కొత్త కథనం కోసం, కొత్త అభినయం కోసం ఆరాటపడతారు; అన్వేషిస్తారు ఆ అన్వేషణలో అందలమెక్కినవారే దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, గొల్లపూడి మారుతీరావు ప్రభృతులు. దూరదర్శన్ లో సాహిత్య కార్యక్రమాల్లోనూ, నాటకాలు, రేడియో కార్యక్రమాల్లోనూ పాల్గొనే ఓలేటి పార్వతీశంచేత ఈ చిత్రానికి మాటలు వ్రాయించాడు. ఇంతేకాదు ఒక చిన్న పాత్రలోగూడా నటింపజేశాడు డి. ఈశ్వరరావుచేత కథ, స్క్రీన్‌ప్లే వ్రాయించి దర్శకత్వంగూడా అతనిచేతే పూర్తిచేశాడు సుధారాణి, విజయరేఖ, విజయశాంతి, జయశాంతి, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, మాణిక్యరావులకు నటనాపరంగా తొలి అవకాశం కలిగించాడు. ఇక పాటపటల సురేష్‌ను ప్రాధాన్యత వున్న హీరోగా, గొల్లపూడిని చిత్రమంతా కనిపించే విలన్‌గా, రామహాసన్‌ను సంగీతగురువుగా చూపించాడు యువరాజ్ అనే కొత్త సంగీత దర్శకుని పరిచయం చేశాడు. అలాగే పి. కె. నాగరాజ్‌కు కెమెరా అవకాశం కలిగించాడు. ఇలా కొత్తపాతం మేలు కలయికలతో చిత్రం నిర్మించాడు కె. రాఘవ.

ఈ చిత్రంలోని కొత్తవారిలో ఓలేటి పార్వతీశం చిన్న డాక్టరు పాత్రలో సహజంగా నటించాడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం, మాణిక్యరావులు టి.వి. సీరియల్స్‌లో గడించిన అనుభవంతో ఇందులో బాగా నటించారు. హీరోయిన్‌గా సుధారాణి కొంత వెలితిగా కనిపించింది. చాలా సన్నివేశాలు నిరసంకావడానికి ఆమే కారణమైంది. సింగరాళ్ళొత్తవాళ్ళకూడా అనుభవం గడించవలసివుంది. పాతవారిలో రామహాసన్ సంగీతగురువుగా, గొల్లపూడి శ్రీమంతుడైన వినయభూషణంగా చక్కగా నటించారు సురేష్, హీరో మురళిగా గొప్పగా నటించాడు

ప్రథమప్రయత్నంలోనే ఓలేటి పార్వతీశం మాటలు సమయస్ఫూర్తిగా, చురుగ్గా వ్రాశాడు అలాగే యువరాజ్ మంచి సంగీతం కూర్చాడు. సి. నారాయణరెడ్డి సాహిత్యపు విలువలతో వ్రాసిన పాటలను సంగీత సుగంధంతో పరిమళింప జేశాడు. పి. కె. నాగరాజ్ ఫోటోగ్రఫీ బాగుంది జలాశయంపై సూర్యోదయాన్ని, గురువు సూర్య నమస్కారాలు చేస్తున్నప్పుడు, కెమెరా. గురువుకు తన సంగీతాన్ని అంకితమిస్తున్నప్పుడు సూక్ష్మాంశాన్ని వివిధ కోణాల్లో కళాత్మకంగా రూపొందించారు

మురళి పేదవాడు కాని అతను ఒక సంగీతనిధి. వినయభూషణం కూతురు శ్రుతి శ్రీమంతురాలు సంగీతం కోసం మురళిని ప్రేమిస్తుంది కాని ప్రేమకు ఆ అంతస్థులు అడ్డుగులుతాయి వినయభూషణం, దానిని పెడగొట్టేందుకు పథకం వేస్తాడు మురళి గురువుగారికి మనవరాలు కె అపరేషనుకు పాతికవేలు కావలసి వస్తుంది ఆ డబ్బుకోసం గురువుగారు వినయభూషణరావును అర్థిస్తాడు మురళి చేత ఇక పాటపాడనీకుండాచేస్తే, డబ్బిస్తానంటాడు. అందుకు గురువు అంగీకరిం

—తరువాత 9 వ పేజీలో

ఇల్లు అమ్మబడును

నెల్లూరు పట్టణంలో ... శ్రీరామ అగ్రహారం ... 300 చ. అడుగుల ... ఇల్లు అమ్మబడును ... కలదు.

వి. రవికుమార్
జనార్దన ప్రింటర్స్ - రేబాలవారి వీధి ట్రంకురోడ్డు, నెల్లూరు-1

గూడూరు సబ్ కోర్టులో

E. P. 31/89 O. S. 22/88

[illegible] ... ప్లెయింటిఫ్ ... డిక్రీహోల్డర్

Vs

[illegible] ... జె. డి. ఆర్.

—వేలం ప్రకటన—

పై సూచించిన డిక్రీని రాబట్టుకొను ... 22-1-1991 తేదిన ఉదయం 10-30 గంటలకు పైకోర్టులో బహిరంగముగా వేలం పాట జరుపబడును. ... అని యావన్మందికి తెలియజేయడమైనది.

—షెడ్యూలు—

నెల్లూరుజిల్లా, గూడూరుతాలూకా, మునిసిపల్ పరిధిలో చేరిన ... సర్వే నెం 7/51 లో 10½ అం ... (68.179 చ.మీ) ... (18.878 చ. మీ) ... (18.878 చ. మీ) కి హద్దులు.

... (ప్రతివాది) ... స్థలము

డి హో. వ్యాల్యూ రు 40,000/-
అమీనా వ్యాల్యూ రు 60,000/-
—యం. దశరథరాం
డి హో అడ్వకేటు, గూడూరు
వేలం వాయిదా తేది 22-1-91

PRAYER TO HOLY SPIRIT

Holy Spirit, Thou who make me see everything, and show me the way to reach my ideal, You, who gives me the divine gift to forgive and forget the wrong that is done to me and who are in all instances of life with me I, in this short dialogue want to thank you for everything, and confirm once more, that I never want to be seperated from you, no matter how great the material desires may be. I want to be with you and my loved ones in your perpetual glory. Amen. persons must pray this for 3 consecutive days without stating ones wish. After 3rd day your wish will be granted, no matter how difficult it may be. Promise to publish this soon as your favour has been granted

A. R. R.

శివారెడ్డి పద్యాలు

వి. జె. పి.

[illegible] ... అల్లం దేవతలయ్యా!

... పైపైన, సి. జే పి!
... నీతులు!

... అగ్నిగోత్రాల్లో ... సుమా!

ముప్పైయిద్దరు మంత్రులు

ముప్పైయిద్దరు మంత్రులు
అవ్వగారు, చిన్నమేము కదరరామ, నీ
తిప్పలు గొవలు ...
ముప్ప జారనంటె వట్టి మోసంగుడురా!

మంత్రిపదవి యొకటి మాదాకరానియ్య,
కవిని నన్ను ... చేయ్య
... నీకు ఆశిస్సులందిస్తా
... పట్టిమాస్తా!

అయ్యప్పస్వామి

అయ్యప్పస్వామి! యింతకు
... ఏమిచేయాలిరా
... యాతన
... మనసిమిప్పుడా?

... పెంకుటింటిని
... చేరా
... రాళ్లు

... నాకు ఇక ... చిక్కుముక్క

... నాకు దేవాలయాలన్న
... అమితభక్తి
... ప్రొద్దు ... హాయిగున్న!

అసలు దేవుడెవడో అయిన్న చూసొస్త
కలుసుకొని ప్రతిది తెలుసుకొని
... మాకిరేపో ఆయ
... మంచిదినములాది!

రాష్ట్రపతిపాలన

ఎవరికొరకు యింతకీ ప్రజాస్వామ్యమ్ము
ఎందుకొరకు, యీ అలందరేంది
పనికిరాదు, రాష్ట్రపతిపాల్న ముఖ్యమ్ము
... అర్థంగాదు!

మదిరినాక ... మొదటికేమోసమ్ము
... చేసేదేమి
లేదు, దీనికేరలేదు యింత కుమించి
... ముందు యింక ముందుముందు!

జిల్లాకాంగ్రెస్ (2వ పేజి తరువాయి)

వాదుంలో ప్రత్యక్షంగా సంబంధాలు నెరపగలిగివుండాలి. పార్టీకోసం సొంత పైసలు సెలవుచేసుకోగల్గినవారై వుండాలి. వీటన్నిటికంటే ముఖ్యమైనది స్టేటస్. దాని వల్లనే ఆ పదవికి గౌరవము. నిండుదనము విలువ చేకూరుతు ది జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని నియామకానికి సంబంధించి వీటన్ని టినీ పరిగణనలోకి తీసుకోవడం మంచిది.

పైనప్రస్తావించిన అర్హతలన్నీ నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జె కె రెడ్డికివున్నాయి. దురదృష్టం-ఆయన కాంగ్రెస్‌వాడే అయినా 'తిరుగుబాటు కాంగ్రెస్' అయినందువల్ల ఆయనపేరు పరిశీలనకు వచ్చే వీలేలేదు. అందువల్ల ఎంత తగినవాడైనా ఆ పదవికి ఆయన్ను నియమించమని చెప్పలేము. జిల్లా వ్యాప్తమైన సంబంధాలు, విశేషమైన అనుభవం, సీనియారిటీ, స్థిరత్వం, నాయకత్వ లక్షణాలు కలిగిన లోకాదాసి మరొక రున్నారు —శ్రీ ఆనం సంజీవరెడ్డి. ఆయనకు ఆ పదవిమీద ఆసక్తి వుందో లేదో. అది తన అంతస్తుకు తగించి కాదను కుంటారో ఏమో! ఆయన సమ్మతించినా కాంగ్రెస్ వర్గాలకు ఆయన అధ్యక్షత్వం అంగీకారమౌతుందోలేదో తెలియదు. కాని అందరూ ఒప్పుకొని ఆయన్ను ఒప్పించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడ్ని చేయగలిగితే ఆ పదవికి పెద్దరికం లభిస్తుంది కాని అర్హతలకు విలువలేని రోజులు కదా ఇవి!

ఇంతకూ మంత్రులు ఏ పదవులకు ఎవరు అర్హులను సూచించకుండా వుంటారా అసంభవం! మంత్రులుతిద్దరిస్వలాలు కాగా వారిగుపటికి సూచించివుంటే ఆ అభ్యర్థులు ఎవరుగా వుంటారు అనేది వూహించడం కష్టంకాదు. ఒక మంత్రి రెండు పేర్లసూచించి వారిలో ఎవర్ని నియమించినా అభ్యంతరంటూ అందులో ఒక పేరుమీద కొద్దిగా బరువు ఎక్కువవేశారని వినవచ్చింది. మరో మంత్రి 'కాంగ్రెస్‌కోసం త్యాగాలు చేసిన' స్వయాన తన మేనల్లుడికే సిఫారసు చేశారట. జిల్లాలో చెన్నారెడ్డి వర్గీయుడుగా పేర్కొనదగిన ఒక యం. పి ఒక శాసన సభ్యుని పేరు ఇచ్చారని తెలిసింది. ఒక నెల్లూరు 'చంద్రశేఖర్' సంచలనాత్మకుడైన మాదాలజానకిరామ్ అయితే బ్రహ్మాండంగదా అంటారు ఈ పదవిమీద ఇ కెవరెవరికి ఆశలున్నాయో, పి సి సి అధ్యక్షుడికి ఇంకెవరెవరి సిఫారసులందాయో చెప్పలేము. ఎవరికి ఆశలున్నా, ఎన్ని సిఫారసులువచ్చినా కడకు నియమించవలసినవాడు శ్రీ హనుమంతరావు. ఆయన అభిమానం ఎవరివల్ల వుంటుందో ప్రస్తుతపరిస్థితులలో ఒక మంత్రిపట్లనే వుండవచ్చు. ఒక మంత్రి సూచించారని చెప్పబడుతున్న రెండుపేర్లలో ఒకఅభ్యర్థి మాత్రం సీనియర్ ఇందిరాకాంగ్రెస్‌వాడే, అపదవికి మువ్వూర్డలా అర్హుడే. కాని ఆయన్ను నియమించేటట్లుంటే ఆయన తన మనిషిగా కార్యదర్శిత్వానికి ఒక చురుకైన వ్యక్తిని ఎన్నుకొని ఆ పదవిని నిర్వహించవలసివుంటుంది.

ఏమైనా జిల్లాకాంగ్రెస్ అధ్యక్షపీఠంలో ఒక బొమ్మ కూర్చోబెట్టబడగూడదని కాంగ్రెస్‌వాదుల అభిలాష. ★

సణుగుడు (3వ పేజి తరువాయి)

పూర్ణచంద్రరావు నుండి, వాకాడు వర్మ నాథరెడ్డి నుండి, ఆనం వివేకానందరెడ్డి నుండి, రంగ్రబాబు నాయుడు నుండి

ఎప్పుడు ఎవరితో ఉండి పేచీ వస్తుందో ... అయిన ... అదిగో ... ఏమిటో

చిన్నప్పుడు ... మీరు అంటుకొని ... వేయడానికి ... సంబంధించిన ... కష్టం కాకపోవచ్చు ... కుంటాము.

ఇటువంటి 'గోబెల్స్'ను సహిస్తున్న ... గొప్పదినానికి ... అవకాశమిస్తున్న ... స్వామి ... అర్పిస్తున్నాము. ★

సింహపురి (8వ పేజి తరువాయి)

రావురోడ్ల స్థానంలో సిమెంట్‌రోడ్లు వేసి ఇవ్వాలను కోరుకుంటున్నాం. ఇటువంటి ప్రాంతాలను ఎంపికచేసి, వాటిని ... అభినందనీయం

విష్ణుప్రియ ఫైనాన్స్ వార్షికోత్సవం

స్టోన్‌హౌస్‌పేటలో నెలకొన్న, నమ్మకంగా నిర్వహింపబడుతున్న ఫైనాన్స్ కార్పొరేషన్లలో మొట్టమొదటిదైన - విష్ణుప్రియ ఫైనాన్షియర్స్ 4 వార్షికోత్సవం 27 తేది ఘనంగా జరిగింది. రోటరీ గవర్నర్ శ్రీ జె వి రెడ్డి అధ్యక్షించారు. న్యాయవాది శ్రీ జి గోపాల్, కాకర్ల ... శ్రీ ... కృష్ణారావు మాట్లాడారు. ఫైనాన్షియర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ సుబ్బారావు అందరికి అతిథ్యమిచ్చారు. శివరాం ప్రింటర్స్ యజమాని, ఈ ఫైనాన్స్ కంపెనీ భాగస్వామి శ్రీ ... గారికి ... చేశారు.

... కంపెనీ. విష్ణుప్రియవారికి ... శుభాకాంక్షలు.

టెంకాయ చిప్పలు అమ్మవద్దు

నెల్లూరు మూలాపేట ... ఆలయంలో దేవుడికి కొట్టిన టెంకాయ చిప్పలను వేలం వేయడం ... ఈ వ్యాపారం ... నిలిపివేయాలని జిల్లా జనజాగరణ అధ్యక్షుడు శ్రీ రామ వెంకటేశ్వరరావు, శ్రీ ... రామ ప్రసాదరెడ్డి ఎండోమెంట్ అధికారులకు అర్జీపెట్టుకున్నారు. ★

పంచాంగం

జ్యేష్ఠకార్తె

8 తేది సోమవారం జ్యేష్ఠకార్తె ప్రారంభం

శుక్రమౌఢ్యమి

ఎక్కువమంది పంచాంగకర్తల అభిప్రాయము ననుసరించి శుక్రమౌఢ్యమి 8 తేది శనివారం వరకు వున్నది

డిసెంబరు తిథులు

మార్గశిర్షమాసము

1 శని	చతుర్దశి	నా 4-36 గం	వ.
2 ఆది	పూర్ణిమ	ప 3-17	,,
3 సోమ	పాడ్యమి	ప 11-45	,,
4 మంగళ	విదియ	ఉ 9-45	,,
5 బుధ	తృతీయ	ఉ 7-20	,,
		తరువాత చతుర్థి పూర్తి.	
6 గురు	పంచమి	రా 3-40	,,
7 శుక్ర	షష్ఠి	రా 3-00	,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ.

ప్రభుత్వ ఉద్యోగులకు సులభ వాయిదా పద్ధతిపై లభించును.

ది నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

నెం. 2819, నెల్లూరు.

17/89 ... 40 ... 28-11-90 తేది నెల్లూరు.

ప్రకటన

ది నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క పాలకవర్గమునకు 28-12-1990 తేది ఎన్నికలు జరుగును. సదరు ఎన్నికలకు ఓటు హక్కు కలిగివుండవలెనన్న ప్రతి "ఎ" క్లాసు సభ్యులెల్లరు విధిగా గుర్తింపు కార్డు పొందివుండవలెను. అట్టి గుర్తింపుకార్డు పొందని "ఎ" క్లాసు సభ్యులు రెండు (2) పాస్‌పోర్టు సైజు ఫోటోలతో బ్యాంకు కార్యదర్శి గారికి బ్యాంకు పనివేళలలో కలసి గుర్తింపుకార్డు పొందవచ్చును. గుర్తింపుకార్డులేని "ఎ" క్లాసు సభ్యులకు ఓటు హక్కు వుండదు కావున వెంటనే గుర్తింపు కార్డులు పొందవలసినదిగా తెలుపడమైనది.

బ్యాంకు పనిచేయు వేళలు: ఉదయం 8 గంటల నుండి 11-30 వరకు
మధ్యాహ్నం 2-30 నుండి సా 6-30 వరకు
శనివారం ,, ఉదయం గం 8 నుండి మ 11-30 గం వరకు

పి. రామానుజాచార్యులు
కార్యదర్శి

జె. చంద్రశేఖరరావు
పార్టుటైమ్ పర్సన్ ఇన్‌ఛార్జి

ఎంతయినా దొరుకుతుంది సారాయి-కాని దొరకడంలేదు కిరసనాయి!

✦✦ జయంపు కృష్ణ ✦✦

ఎలక్ట్రిసిటీ వచ్చినా
ఎలక్ట్రానిక్స్ పెరిగినా
పేదా సాదా జనానికి
అట్టడుగు జీవన వరానికి
కిరోసిన్ నేటికి నంబర్ వన్.
పట్నం సంక్షేమానికి
పదికిపద్దే కిరోసిన
సమాజంలో పడిపోయింది.
నేడు
అవసరమైతే ఎంత కావాలన్నా
దొరుకుతుంది సారాయి; కానీ
దొరకడంలేదు కిరోసిన
ఏమిటీ బంగారమైనా కిన్.
అన్నలు
కిరోసిన్ లేని పోతే ఎలా?
కట్నం తీలేని కోడళ్ళను
గొంతులు కోయడేకి; కొర్త
గొంతులో కర్తి; గడపిపగా
ఎలా తగలబెట్టాలి?
గ్రామసీమల్లో, కార్మికవాడల్లో
గడ్డిలాపుల్లో, పేదబూపుల్లో
ఎలా మంటల్లో మాడ్చాలి??
ఎన్నికల్లో తమకు ఓటేయని
అదములు పూరిగుడిసెలను
ఎలా బుగ్గిపాలు చేయాలి?
తమ కోర్కెలను ఆమోదించని
ప్రభుత్వం విరసనగా
కర్మాగారాలు రైళ్ళను; బస్సులను
మనుషులతో సహా సజీవంగా
ఎలా కాల్చికాల్చి చంపాలి??
కిరోసిన్ లేకపోతే ఎలా
ఎలా? ఎలా? ఎలా??

[కాకతీయ ఫాస్ట్ ప్యాసింజర్ రైలు మంటల్లో మాడిపోయి ప్రయాణికులు చేసిన ఆక్రందనలకు ప్రతిస్పందిస్తూ- రచయిత]

ఓ నిరక్షర కుక్షి

✦✦ దుగ్గిశెట్టి వెంకటరమణయ్య ✦✦

నీకు అక్షరాలు నేర్పుతామంటున్నారు.
అక్షరాస్యులు
నీవకు వారి ప్రచారాలు
లొంగకు వారి ప్రలోభాలకు
అవి స్వార్థపూరితాలు.
నిన్ను వారిలో కలుపుకునే యత్నాలు
వారి మాటలు విన్నావా. నీకు నీదేగతి.
ఇప్పుడు వారిగతే లేదా!
చదివినోడు [illegible]
దేశాన్ని [illegible]- మతంపేరుతో
మానవ [illegible] వైషమ్యం పెంచారు.
[illegible] యుద్ధాలు సృష్టించారు.
ఇదంతా మానవ రక్షణంటూ,
బ్రతుకుల గతుకుల్లో కూలుస్తున్నారు;
ఇది శాస్త్ర లక్ష్మీ వంటూ.
అనైక్యత సాధిస్తున్నారు-
పరమైక్యంకు సోపానమంటూ.
ఈనాడు చదివినోడు బజార్లో
చదువమ్ముతున్నాడు.
నీవు చదువు 'కొంటావా'
ఈనాడు చదివి [illegible] నౌకరీ భిక్షకులు
ప్రభుత్వ [illegible] దాసులు;
దాశిణ్యానికి పుట్టున్నారు చేతులు
చూపుతున్నా [illegible]
[illegible]
దాలిదాంని ఉద్యోగాల మెతుకులు
పంపకాల కొట్లాటల్లో విద్యార్థికులు
పీఠికెక్కి-తన్నుకుంటున్నారు అమాయకులు
నీవూ నీళ్ళతో చేరతావా! నౌకరీభిక్షకు,
చదివి- అల్పసంఖ్యాకుల్లో చేరతావా;
చదవక- అధికసంఖ్యాకుల్లో నిలుస్తావా!
చదవకుండా!
నిరక్షరాస్యులకు రిజర్వేషన్
కావాలనే నినాదం నీ ప్రియాలకం
దేనితో రిజర్వేషన్- ప్రభుత్వంలో
ప్రభుత్వం- నిరక్షరాస్య
ప్రజా ప్రతినిధులంటే
పాలింపబడాలి- జనాభాసంఖ్య ప్రకారం
వారికి ప్రాతినిధ్యం కావాలి.
ఇదే నీ తారకమంత్రం.
చదువుల సముద్రం ఆటుపోట్లకు
చదువుల గుంపుల రాపుపోట్లకు
ఈ దేశం ఛిన్నాభిన్నం కాకముందే
ఓ నిరక్షరాస్య ప్రజా!
నిలువు మాకు కవచంపరె
అక్షరాస్యుల ఆట కట్టించు
నిరక్షర మహోజ్వన్నత్య-
పాలించే ప్రాచీన పవిత్రదేశాన్ని
చదవనివారికి రిజర్వేషన్
అనే సూత్రం నీ త్రినేత్రం.
అది అక్షరాస్యులకవుతుంది జ్ఞాననేత్రం.

రైతులోకం

(4 వ పేజి తరువాయి)

[illegible] వుండే రిసిన్కూకాల వారికే తెలిసి వుండాలి. కొందరి అభిప్రాయం ప్రకారం అనంతర్లకు అవతల కనుపూరు కాల్వకు దక్షిణపువైపు వుండే నీరు అన్ని విధాలా ఈ కృషి విజ్ఞాన కేంద్రానికి అనుకూలంగా వుండబోదని భావిస్తున్నారు. పొదల కూరు రోడ్డుకు దక్షిణంగావుండే ఈ భూమి బాయింట్ ఫార్మింగ్ సొసైటీకి కేటాయించ బడి వుంది. గిరిజనులకు వుద్దేశించిన ఈ క్షేత్రంలో మొదట మెట్టపైర్లు కొంత సాగు చేయబడ్డాయిగాని తర్వాత చాలావరకు బీడు గానే వున్నట్లుంది. సేద్యంపట్ల శ్రద్ధగల గిరిజనులెవరైనా వుంటే ఆటువంటి వారికి వేరేచోట ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించి దీనిని ఈ కృషి విజ్ఞాన కేంద్రానికి అప్పగించవచ్చు. అది సారవంతమైన నేల. కనుపూరు కాలువ నుండి ఎత్తిపోతల ద్వారా నీటి సౌకర్యం కల్పించుకోవచ్చును. అదిగాక ఆ ప్రదేశంలో కొన్నిచోట్ల బోర్లు కూడా వద్దాయంటున్నారు. మరొక అనుకూలం-దాన్ని అనుకునే విస్తారంగా ఎంతో భూమి వుంది. వ్యక్తుల వద్ద తీసుకోవలసి వచ్చినా పరిహారం పెద్ద కాదు. ఈ ప్రదేశానికివుండే మరొక సౌకర్యం నెల్లూరు పొదలకూరు మెయిన్ రోడ్డుకు అనుకొని వుండటం. కండ్లేరురిజర్వాయరు నిర్మాణం అవుతున్నదృష్ట్యా ఇది ప్రధానమైన రహదారి అవుతుంది. కృషివిజ్ఞానకేంద్రంవంటి బృహత్సంస్థ ఇటువంటి ప్రాధాన్యత కలిగిన ప్రదేశంలో వుండటం అత్యంత అనుకూలం. కృషి విజ్ఞాన సంస్థకు భూమిని సమకూర్చడంలో కలెక్టరుగారు ఈ ప్రదేశాన్నికూడా దృష్టిలో వుంచుకోవడం బాగుంటుంది.

భూసేకరణ ఎంత త్వరగా జరిగితే కృషి విజ్ఞానకేంద్ర స్థాపనాకృషి అంత త్వరితంగా ప్రారంభమౌతుంది. జిల్లా రైతాంగానికి అత్యంత ప్రయోజనకరమైన ఈ కేంద్రాన్ని ఆశ్యం లేకుండా ప్రారంభింప జేసుకోవడంలో రైతాంగంకూడా శ్రద్ధ వహించడం అవసరం. ఈ సేకరణకు సంబంధించి వరంగల్ జిల్లాలో రిసోర్తు నుండి 80 ఎకరాలు దానం చేయ గల్గిన రైతు ఎవరైనా ముందుకు రాగల్గితే ఆ కేంద్రరూపంలో ఆతాని పేరు చిరస్థాయిగా నిలుస్తుంది! ★

చిత్రసమీక్ష

(7వ పేజి తరువాయి)

చరు. కాని, ఆ విషయం తెలుసుకున్న శిష్యుడు మురళి తన పాటను గురువుకు అంకితమిస్తాడు. తన ప్రేమను త్యాగం చేసేందుకు ఇది తన తండ్రి వన్నిన పన్నాగమని తెలుసుకున్న కృతి నిరాహారదీక్ష పూనుతుంది. కృతిని బ్రతికించుకునేందుకు మురళిని బ్రతిమలాడి పాట పాడిస్తాడు విషయభూషణం. చివరకు సుఖాంతమవుతుంది.

గురువుగారు తన మనవడి గుండె ఆపరేషను కోసం విషయభూషణాన్ని పాతిక వేలు అడగటం, అతను ఇవ్వటం, ఇక మురళి పాటపాడకుండా చెయ్యాలని నిబంధన విధించటం, అందుకు గురువు అంగీకరించక డబ్బు అక్కడే విసిరికొట్టిరావడం, ఈ విషయం తెలుసుకున్న శిష్యుడు మురళి తనపాటను గురుదక్షిణగా గురువుకు అంకితంచెయ్యటం హృద్యంగా రూపొందించారు దర్శకుడు. "నా గానం పసిపాప ప్రాణం నిలిపేదైతే- గురుదేవా అందుకో తుదిగీతం- నా సర్వస్వం నీకేఅంకితం"- అని మురళి పాడుతూ తన గానాన్ని గురువుకు అంకితంచేసినపాట చిత్రీకరణకూడా బాగుంది.

ఏ కత్తి అయితే పసివాడికి ఆపరేషన్ చేసి ప్రాణం నిలిపిందో, ఆ కత్తే మురళి గానమాధురి గొంతు కోసింది. ఆ గానమే చివరన కృతి ప్రాణాలు నిలిపినట్టుచూపిన దృశ్యంగూడా బాగుంది. ఈ దృశ్యాల్లో దర్శకుడున్నాడు. మిగతాదృశ్యాల్లో నీరసముంది. ఇలా అన్నామని నీరసించిపోకుండా ప్రయత్నిస్తే ద్వితీయంలో అద్భుతమూ పటుత్వంగా చిత్రం రూపొందించగల సామర్థ్యం దర్శకుడు వి. ఈశ్వరరావులో వుందని ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలు చెప్తున్నాయి. ★

చిరంజీవి

(7 వ పేజి తరువాయి)

స్టోర్ అపార్టుమెంట్సులో నివసించే హీరో రఘు (రెహమాన్)కు టా-టా చెప్పాక వడివడిగా కిందికివచ్చి కూర్చుందికుష్బూ. "ఊ! పోనీయ్"! అంది స్టీరింగ్ ముందు కూర్చున్న తన అన్నతో. అప్పటికే బాగా చీకటి పడింది కొంతదూరం వెళ్ళిన ఆ కారు రోడ్డుకు ఎదురువైపున వెళ్తున్న మూడు సైకిళ్ళను ఢీకొంది. ముగ్గురు సైకిలిస్టులూ కిందపడ్డారు. వాళ్ళకు క్షమాపణలు చెప్పడానికి బదులు "మీకు కళ్ళు కనిపించడంలేదా"; అంటూ నానా మాటలన్నాడు కుష్బూ అన్న. అంతే ఆ ముగ్గురు సైకిలిస్టులూ అతి ప్రయాసతో లేచి, కారులోంచి కుష్బూ అన్నను బయటకు లాగి కసితీరా కొట్టారు. దెబ్బలు భరించలేక అతగాడు ఏడ్పు లంకించుకున్నాడు పాడైపోయిన తమ సైకిళ్ళను బాగుచేయడానికి ఏదరూపాయలైనా ఇస్తేగాని కారును కదలనివ్వమని ఆ సైక్లిస్టులు భీష్మించారు ఇంతలో రోడ్డుమీద రాలామంది జనం గుమిగూడేసరికి కుష్బూ ద్విగుణీకృత రూపాయల అపరాధాన్ని చెల్లించక తప్పలేదు ★

సినిమా

(7 వ పేజి తరువాయి)

అంకితమైన విధానంతోనే అమలుచేయడం జరిగింది. ఇంకా దానిని నడిపి రడం ప్రస్తుత ప్రభుత్వ బాధ్యత" అన్నారు. దానికి ప్రతిస్పందించిన కృష్ణ సోదరుడు, నిర్మాత జి ఆదిశేషగిరిరావు "చలనచిత్ర అభివృద్ధి మండలిని స్వార్థంకోసం, పార్టీ ప్రయోజనాలకోసం దుర్వినియోగంచేసింది తెలుగుదేశం ప్రభుత్వం. సమాచారశాఖ నిర్మించదలచిన ప్రభుత్వ డాక్యుమెంటరీలను ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తీసేపద్ధతి ఎన్. టి. ఆర్. హయాంలోనే మొదలైంది. ప్రభుత్వ డాక్యుమెంటరీ చిత్రాలకు, చలనచిత్రాభివృద్ధి మండలికి అసలు సంబంధం ఏమిటి? పైగా తెలుగుదేశం పార్టీ సభ్యులనే ఎన్ డి. సి. బోర్డు డైరెక్టర్లుగా నియమించడమే గాక విధానాన్ని ప్రవేశపెట్టి చిన్న చిత్రాల నిర్మాతల కడుపుకొట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే. అన్నపూర్ణా, పద్మాలయా స్టూడియోలపై కేసిపోనికేసులు బనాయించి మన చిత్రపరిశ్రమను రెండుగా చీల్చింది తెలుగుదేశం ప్రభుత్వం కాదా? ఇప్పుడు మన రాష్ట్రంలో తెలుగు చిత్రపరిశ్రమ ముందడుగు వేస్తోందంటే ఆ చలువంతా ప్రస్తుత కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాయితీల ఫలితమే" అని ఉద్ఘాటించారు.

ఖిన్నస్వరాలు

రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు చాలా మంది నిర్మాతలు హైదరాబాద్‌లో చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు. కాని, అక్కడి అనిశ్చిత, అగమ్యగోచర పరిస్థితులపై పలు చిత్ర నిర్మాతలు పలు విధాలుగా చెప్తున్నారు. మరికొందరు ఎన్నో అసౌకర్యాలకు గురిఅయినా లోలోనే వ్యథచెందుతూ తమ బాధ అనుభవాలను బయటకు చెప్పలేకపోతున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ ఉంటుందో లేదో తెలియదు. రాయితీల గ్యారంటీలేదు వాటి అమలు విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు కొందరి ఆరోపణ. పూర్తిగా స్వరాష్ట్రంలో తయారైన 'అదిరిందిరెడీలు, విష్ణు, 20వ శతాబ్దం, ప్రేమా జిందాబాద్' చిత్రాలకు రాయితీలు ఇవ్వకపోగా ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం తయారవని కొన్ని చిత్రాలకు రాయితీలు ఆమోదించడం విస్మయం కల్గిస్తోంది, రాష్ట్ర ప్రభుత్వ అధికారులలోని అవగాహనలోపం, 'రెడ్ టేపిజమ్' పై చాలామంది నిర్మాతలు అసంతృప్తి చెందారు. పైగా ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి పూర్తిగా పనిచేసే మేనేజింగ్ డైరెక్టర్ ఇంతవరకు ఆ కార్యాలయంలో లేరు. అందుకే హైదరాబాద్‌తో తెలుగు సినిమారంగం డోలాయమానంగా ఉందని దాసరి నారాయణరావు ప్రభృతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు స్టూడియో కాల్షీట్ల రేట్లు పెంచేశారు. గృహాల అద్దెలు అనూహ్యంగా పెరిగాయి. సాంకేతికపరంగా ఎన్నో ఇబ్బందులున్నాయి. స్వరాష్ట్రంలో బడ్జెట్ చిత్రాలు నిర్మిస్తే అదనంగా పదెనిమిది లక్షలు ఖర్చవుతుందని నిర్మాతలు అనుభవపూర్వకంగా గ్రహించారు.

ఈ ఆరోపణలకు స్పందించిన హైదరాబాద్‌లోని స్టూడియో యజమానులు మద్రాసుకన్నా హైదరాబాద్ స్టూడియోలలో కాల్‌షీట్ రేటు చాలా తక్కువని ఆ రేటును పెంచలేదనీ, చిత్ర నిర్మాణ వ్యయమనేది ప్లానింగ్‌బట్టి ఉంటుందని తెలియజేశారు. ఏది ఎలా ఉన్నా జనవరి నుంచి కొన్ని తెలుగు చిత్రాలైనా మద్రాసులోనే తయారవుతాయని కొందరు స్పష్టంగా చెపుతున్నారు. ★

నెల్లూరు సబార్డినేటు జడ్జి కోర్టులో
E. P. No 62/87
O S No 14/83

సర్వోదయ ఫైనాన్స్ కార్పోరేషన్ Represented by its partners
1) యం. వెంకట కృష్ణయ్య,
3) సి.హెచ్. వెంకటరత్నం - డిహెచ్ఆర్

Vs.

ఎస్ గోపాలరెడ్డి అండ్ వగైరాలు -జెడిఆర్

పై నంబరు డిక్రీ జారీని రాబట్టు కొనుటకు గాను, 2వ జెడిఆర్ దాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 24-1-91 న పై కోర్టులో పగలు 10-30 గంటల నుండి సా॥ 5 గంటలలోగా బహిరంగముగా వేలము వేయుదురు. కొనదలచినవారు కోర్టుకుహాజరై వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు రి॥ డి॥ ఇలాకా గూడూరు సబ్ రిజిస్ట్రీ -లోపేరు ఇదిమే పల్లి గ్రామం పట్టానం. 343, స నెం 67లో య 8.54 సెంట్లుకు (1.488 హెక్టారులు) హద్దులు: తూర్పు, ఉత్తరం: కిరాయిభూమి దక్షిణం: నీలాంబరంగారి భూమి, పడమర: పాడుదల కాల్వ

గమనిక: పై షెడ్యూలు ఆస్తిని రెండవ జెడిఆర్ గురివిందపూడి సహకార సహకారపరపతి సంఘమునకు రు 4000/- లకు 14-4-76 తేదిన రిజిష్టరు అరుమానము పెట్టియున్నారు. కావున పై అరుమానమునకు లోబడి పాటపాడుకొనవలెను.

డి. హెచ్. ఆర్. విలువ 14,000/-
అప్సెట్ విలువ 21,240/-

-S. M. Shaida
D. Hr. Advocate

అభినందనలు



సింహపురి పట్టణ సమస్యలను పరిష్కరించుటకు
శాయశక్తులా కృషిచేస్తూ నెల్లూరు ప్రజల మన్ననలు పొందిన
శాసన సభ్యుడు, ఉత్సాహవంతుడు, మనస్సున్న మంచిమనిషి

మాకు అత్యంత ఆప్తుడు

జె. కె. రెడ్డిగారు

శాసన సభ్యుడై సంవత్సరం నిండిన ఈ శుభతరుణంలో
వారికి మా హృదయపూర్వక శుభాభినందనలు తెల్పుతూ,
వారి యశస్సు దినదిన ప్రవర్ధమానం కావాలని ఆకాంక్షిస్తున్నాము.

బి. రత్నారెడ్డి-మేనేజింగ్‌పార్ట్‌నర్; పి. వెంకటరెడ్డి, డి. చంద్రమౌళీశ్వరరెడ్డి-పార్ట్‌నర్స్

R. R. Engineering Co.,

PSG MOTORS NELLORE DISTRICT DEALERS

15/116, సుబేదారుపేటరోడ్డు-నెల్లూరు-524 001

బి. రమణారెడ్డి, **Venkateswara Pawn Brokers**

13/510 కాశర్లవారివీధి, చిన్నబజారు-నెల్లూరు.

•• స్మృత్యంజలి

మా అభివృద్ధికి కారకులు
నిరంతరం మా హృదయాలలో
నిలిచిపోయిన

ఊతముక్కల రామిరెడ్డిగారు

బుచ్చిరెడ్డిపాళెం

చతుర్ధ వర్ధంతి 25-11-90 తేది

వారికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ,
-కుటుంబ సభ్యులు



జననం : 1898 మరణం : 1986

Edited Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore